


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

ఆదివారం 7 డిసెంబర్ 2025 పేజీలు 8




# గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలో రోల్ మోడల్‌గా నిలుస్తుంది

- గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలో రోల్ మోడల్‌గా నిలుస్తుంది
- అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ
- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశాలించి అధికారులతో సమావేశం నిర్వహించన మంత్రి పొంగులేటి

**కందుకూరు, మేజర్‌న్యూస్( డిసెంబర్ 06):** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 8,9 తేదీలలో భారత్ ఫ్యూచర్ సీటీ వేదికగా నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలోనే రోల్‌మాడల్‌గా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచారం పౌర సంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి పొంగులేటి పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుండి అనేక రంగాలలో విశేష గుర్తింపు పొందిన దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు. గడిచిన రెండు సంవత్సరాలలో చేట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు 2037 విజన్‌గా,2047 విజన్‌గా ఈరెండు సుక్టార్లు ప్రభుత్వ లక్ష్యాలు , ఆలోచనలను ఈ సమ్మిట్‌లో వివరించబోతున్నారని

మిగతా 2లో

# ప్రచార హోరు.. హామీల జోరు

## పల్లెలో వేడెక్కిన రాజకీయాలు

- ఇంటింటికి వెళ్లి ఓటు వేయాలని అభ్యర్థన
- ఒక్కసారి చాన్స్ ఇవ్వాలని వేడుకోలు



రావులపల్లిలో ఓటు వేయాలని ఓటరను అభ్యర్థిస్తున్న గోటూరి రాంచంద్రయ్యగౌడ్



సింగప్పగూడలో ప్రచారం చేస్తున్న అభ్యర్థి ఇటుకపల్లి రవి

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 6) :** పల్లెలో పంచాయతీ ఎన్నికల రాజకీయాలు వేడెక్కాయి. మొదటి విడతలో రాజేంద్రనగర్, షాద్‌నగర్ రెవెన్యూ డివిజన్‌లో డిసెంబర్ 11న ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటి విడత ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. మొదటి విడతలో ఆరు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం, వీటిలో ఐదు స్థానాలు పాలకవర్గంతో పాటు ఏకగ్రీవం అయ్యాయి. ఫస్ట్ పేజ్‌లో ఎన్నికలు జరిగే 168 సర్పంచ్ స్థానాల్లో 530 అభ్యర్థులు, 1,340 వార్డు స్థానాల్లో 3,379 అభ్యర్థులు దూసుకెళుతున్నారు. ప్రత్యర్థుల వ్యూహబూలను చిత్తు చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ప్రధాన పార్టీల మద్దతుదారులైనప్పటికీ ఆయా

మిగతా 2లో

# హోంగార్డ్ వ్యవస్థ పోలీసు శాఖలో ముఖ్యమైన అంతర్భాగం



## ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06):** హెూంగార్డ్ వ్యవస్థ పోలీస్ శాఖలో ముఖ్యమైన అంతర్భాగమని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు.వికారాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 63వ హెూంగార్డ్స్ రైసింగ్ డే వేడుకలను జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా ఎస్పీ పరేడ్ కమాండర్, ఆర్ఐ అంజాత్ పాషా నుండి గౌరవ వందనం స్వీకరించి, హెూంగార్డ్స్ పరేడ్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. హెూంగార్డ్ సిబ్బంది ప్రదర్శించిన క్రమశిక్షణ, నీట్ టర్న్ ఔట్‌ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...., ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా 1946 డిసెంబర్ 6న స్వచ్ఛందంగా ప్రారంభమైన హెూంగార్డ్ వ్యవస్థ నేడు పోలీసు శాఖలో ఒక ముఖ్యమైన అంతర్భాగంగా మారిందని కొనియాడారు. అత్యవసర పరిస్థితులలో, ప్రకృతి విపత్తుల సమయంలో, శాంతిభద్రతల పరిరక్షణలో మరియు పట్టణ ట్రాఫిక్ సమస్యల

మిగతా 2లో

## జిల్లా కలెక్టర్, అబ్జర్వర్ ఆధ్వర్యంలో

# పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(డిసెంబర్ 06):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత రెండవ రోజు ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ షేక్ యాస్మిన్ బాష

మిగతా 2లో



# మహానీయుల అడుగుజాడల్లో నడవాలి

ఎమ్మెల్యే కాలె యాదయ్య

2లో





2లో

# అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న రాజకీయ నేతలు

అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య

# ప్రచార హోరు.. హామీల జోరు

**మొదటిపేజీ తరువాయి...**
రాజకీయ పార్టీలను పక్కన పెట్టి సొంత మేనిఫెస్టోతో ముందుకు వెళుతున్నారు. విజయం సాధిస్తే గ్రామానికి ఏం చేస్తారో ప్రజలకు వివరిస్తున్నారు. గతానికి బిన్నంగా ఈ సారి పంచాయతీ ఎన్నికలో అభ్యర్థులు మేనిఫెస్టోను విడుదల చేస్తున్నారు. వాటిని సమాజిక మధ్యామాల ద్వారా ప్రచారం చేస్తున్నారు. గ్రామాల్లో కరపత్రాలు ముంద్రించి ఇంటింటికి పంపిణీ చేస్తున్నారు. రెండో విడతలో ఈనెల 14న ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ, ఉపసంహరణ పూర్తయింది. అభ్యర్థులకు గుర్తులు కేటాయించడంతో అభ్యర్థులు ప్రచార జోరు పెంచారు. ఇంటింటికవ వెళ్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అభ్యర్థులు తమతమ పార్టీకు చెందిన నేతలు, కార్యర్తలతో పాటు బంధువులు, స్నేహితులను వెంటేసుకుని ప్రతి ఇంటిని చుట్టేస్తున్నారు. మరికొందరు అభ్యర్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రచారం చేస్తున్నారు. ప్రచార సమయం తక్కువగా ఉండటంతో అభ్యర్థులు డోర్‌టూ డోర్ క్యాంపెయిన్ ముమ్మరం చేశారు.


ముడిమ్యాల గ్రామంలో ప్రచారం చేస్తున్న అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్

# హోంగార్డ్ వ్యవస్థ పోలీసు శాఖలో ముఖ్యమైన అంతర్భాగం



**మొదటిపేజీ తరువాయి...**
పరిష్కారంలో పోలీసు శాఖకు హెూంగార్డ్ అధికారులు అదనపు బలంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. హెూంగార్డుల నిబద్ధత మరియు క్రమశిక్షణ పోలీసు శాఖకు గర్వకారణమని తెలిపారు. హెూంగార్డుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలను ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. హెూంగార్డ్ సిబ్బంది యొక్క రోజువారీ వేతనాన్ని ?921 నుండి ?1000కి, అలాగే పరేడ్ అలవెన్స్‌ను ?100 నుండి ?200కి పెంచడం జరిగిందన్నారు. అంతేకాక, జిల్లాలో విధి నిర్వహణలో మరణించిన కృష్ణ %ు% వెంకట్ రెడ్డి ఇద్దరు హెూంగార్డ్ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికీ ?5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయించడం జరిగిందని తెలియజేశారు. హెూంగార్డ్ వ్యవస్థ యొక్క క్షేమం మరియు వారి సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, జిల్లాలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ, అంకితభావం మరియు క్రమశిక్షణ కనబరిచిన పలువురు హెూంగార్డ్ సిబ్బందికి ఎస్పీ స్నేహ మెహ్రా తమ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేసి వారిని అభినందించారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణకు పరేడ్ %ు% డ్రిల్ చాలా ముఖ్యం అని వివరిస్తూ, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క హెూంగార్డు అధికారికి పేరుపేరునా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం జిల్లా ఎస్పీ హెూం గార్డ్స్ అధికారులతో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డిఎస్పి వీరేష్ , వివిధ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, హెూం గార్డ్స్ జిల్లా ప్రసిడెంట్ సుధాకర్,తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రెటరీ చాంద్ పాషా మరియు పోలీసు సిబ్బందితో పాటు హెూంగార్డు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలో రోల్ మోడల్‌గా నిలుస్తుంది







**మొదటిపేజీ తరువాయి...**
అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఈరోజు ఏర్పాట్ల పరిశీలించడం జరిందని, గడువులోగా పూర్తి స్థాయి ఏర్పాట్లకు ముమ్మర చర్యలు తీసుకుంటామని అన్నారు. తెలంగాణ ప్రగతి దేశంలో ఉన్న రాష్ట్రాలతో కాదు ప్రపంచలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడే విధంగా రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ప్రణాలిక బద్దంగా వ్యవహరిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలో లోను , ప్రపంచ స్తాయిలో అగ్రస్థానంలో నిలుపేందకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ప్రజా ప్రభ్వుత్వం సాగుతుందని సూచించారు.

**2047 మూడు ట్రిలియ్ డ్రాలర్ల ఎకానమి లక్ష్యం**

: 2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమిగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. సమ్మిట్‌పై ఇండిగో విమానాల రద్దు ప్రభావం ఏమాత్రం చూపదని సీఎం రేవంత్‌రెడ్డి దీనిపై ఎప్పటికప్పుడు అసౌకర్యం కలగకుండా పరిశీలిస్తున్నారని పొంగులేటి చెప్పారు. మంత్రి వెంట ఫ్యూచర్ సిటీ అథారిటీ కమీషనర్ శశాంక్, ఐఏఎస్, ఉపీఎస్ అధికారులు,జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహానీయుల అడుగుజాడల్లో నడవాలి: ఎమ్మెల్యే కాలె యాదయ్య

**చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 6) :** పేదల బతుకుల్లో వెలుగు నింపిన రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా శనివారం చేవెళ్లలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం బడుగులకు ఆశజ్యోతిగా నిలిచిందన్నారు. సమసమాజ నిర్మాణం కోసం ప్రతిక్షణ పరితపిoచిన వ్యక్తి అంబేద్కర్ అని, ఆయన అడుడుగ జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని, నేటి యువత ఆయన చూపించిన మార్గంలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, నియోజకవర్గం సీనియర్ నాయకులు సున్నపు వసంతం, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కృష్ణారెడ్డి, గుండాల రాములు, నర్సింలు, రవీందర్, దర్శన్, శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బ్యాగరి ప్రభాకర్, మండల అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న రాజకీయ నేతలు



- **బోడుప్పల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి**
- **రాజ్యాంగ పరిరక్షణకు ప్రభుత్వాలు కృషి చేయాలి**
- **అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలి**
- **అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య**

**మేడిపల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06):** అంబేద్కర్ ఆశయాలకు రాజకీయ నేతలు తూట్లు పొడుస్తున్నారని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పలు సంఘాల అధ్యక్షులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేసి సుమారు 2 సంవత్సరాల 11 నెలలు 18 రోజులు కష్టపడి అత్యుత్తమ రాజ్యాంగాన్ని భారతీయులకు అందించాడని. భారతీయులందరూ కుల,మత, వర్గ బేధాలు లేకుండా అందరికీ సమన్యాయం సమాన హక్కులు కల్పించాడని, బడుగు బలహీనవర్గాలు అన్ని రంగాల వారు అభివృద్ధి చెందాలని డాక్టర్ అంబేద్కర్ ఆకాంక్షించారన్నారు. కానీ స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడచిన ఇంకా కులాధిపత్యం వర్గ పోరు జరుగుతూనే ఉందని, రాజ్యాధికారం కోసం నేడు అగ్రకుల నాయకులు బరితెగిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో బీసీ వర్గం నేతలు పోటీ చేయకుండా అగ్రకుల నాయకులు కిడ్నాప్ చేయడం వారికి మాత్రం తాగించిన ఘటన అందుకు ప్రత్యక్ష సాక్ష్యమని . ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ఆకాంక్షల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గ మైసయ్య రాపోలు శ్రీరాములు, దొంతిలింగ ముదిరాజ్ , అశోక్ భూగర్భ పరిరక్షణ సమితి,గరుగుల యాకయ్య , చిల్ల అంజయ్య, ఏసు రాజు, గరుగుల స్వర్ణ రాజు ,పరశురాం జనగాం, జై భీమ్ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్, అబ్జర్వర్ ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



**మొదటిపేజీ తరువాయి...**
సమక్షంలో నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. మూడవ విడత 5 మండలాలకు సంబందించి 157 గ్రామా పంచాయతీలకు ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు 1608, ఓ.పీ.ఓ 1874 లను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. మూడవ విడత పోలింగ్ కోసం మైక్రో అబ్జర్వర్ల ను ర్యాండమైజేషన్ ద్వారా ఎ ం ం డ లా ల క ం కే టా ం ం ం చా ం . ర్యాండమైజేషన్ ప్రక్రియలో ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగి లాల్, డీపీఓ జయసుధ,డి ఆర్ డి ఓ శ్రీనివాస్, నోడల్ అధికారి మాధవ రెడ్డి, డి ఇ ఓ రేణుకా దేవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంబాపూర్‌లో సాయిని మహదేవమ్మకు

# భారీ మెజార్టీతో గెలిపిద్దాం...

● ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందాం

● కోటపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి



పెద్దేముల్ మండల మంబాపూర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సాయిని మహదేవి



కోటపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి



సర్పంచ్ అభ్యర్థి సాయిని మహదేవమ్మ

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 05):

పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాయిన మహదేవమ్మను భారీ మెజార్టీతో గెలపించి, స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందామని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి అన్నారు. శనివారం మంబాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాయిన మహదేవమ్మ తో పాటు కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి మహదేవమ్మను మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. మనోహర్‌రెడ్డి నాయక త్వంలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలన్నారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడంతో పాటు మంబాపూర్ గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చన్నారు. సర్పంచ్ అభ్యర్థి సాయిని మహదేవమ్మతో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకుడు సాయిని శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కృష్ణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రావన్‌కుమార్, ప్రకాశం, నారాయణ. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు మైపూస్ ,దేవాలయ చైర్మన్ ముద్దిని రాములు, నాగేందర్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# సాయిని నాగిరెడ్డిని భారీ మెజార్టీతో గెలపిద్దాం...

● కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి



పెద్దేముల్ మండల నాగులపల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు
రుద్రారం మైపాల్‌రెడ్డి




కాంగ్రెస్ అభ్యర్థి సాయిని నాగిరెడ్డి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 06):

పెద్దేముల్ మండల నాగులపల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాయిని నాగిరెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండలంలోని నాగులపల్లితో పాటు పలు గామంలో పాల్గోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. నాగులపల్లి సర్పంచ్ సాయిని నాగిరెడ్డిని భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చన్నారు. సర్పంచ్ అభ్యర్థి సాయిని నాగిరెడ్డితో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. అధికార ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాల రూపు రేఖలు మార్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బస్వరాజ్, నాయకులు శేఖర్,మాజీ ఉప సర్పంచ్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

## ఎన్నికల విధులకు గైర్హాజరు, నిర్లక్ష్యంతో పరిగి ఇరిగేషన్ డీఈఈ కృష్ణారెడ్డి సస్పెన్షన్...

● ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్.....



తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి గారి కార్యాలయము, వికారాబాద్ జిల్లా.

Lr.No.551/2025-A(పం) తేది: 06-12-2025.

పత్రిక ప్రకటన

ఇందుమూలముగా, 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు,2025 (సర్పంచ్ మరియు వార్డు సభ్యులు) సందర్భంగా, జిల్లా కలెక్టర్, వికారాబాద్ జిల్లా గారి ఆదేశాల మేరకు శ్రీ K.V.క్రిష్ణా రెడ్డి, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఇర్రిగేషన్, సబ్ డివిజన్, పరిగి, ఎలెక్షన్ (RO Stage-I) విధులు అనధికారికంగా గైర్హాజరు కావడం మరియు ఎలెక్షన్ విధులు నిర్వర్తించడములో నిర్లక్ష్యము వహించినందున, వారిని విధుల నుండి సస్పెన్షన్ చేయడం జరిగింది. మరియు జిల్లాలోని సమస్త రిటర్నింగ్ అధికారులను ఎలెక్షన్ విధులు సక్రమంగా మరియు సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించడమైనది.

సం/-
జిల్లా కలెక్టర్ &
జిల్లా ఎన్నికల అధికారి,
వికారాబాద్ జిల్లా.

స్థలం : వికారాబాద్ జిల్లా
తేది: 06.12.2025.

దీనిప్రతి జిల్లా పౌర సంబంధాల అధికారి, వికారాబాద్ జిల్లా గారికి సమాచారార్థం.

// సాక్షాంకనము చేయనైనది //
జిల్లా పంచాయతీ అధికారి &
అదనపు జిల్లా ఎన్నికల అధికారి,
వికారాబాద్ జిల్లా.



సస్పెన్షన్‌కు గురైన పరిగి సబ్ డివిజన్ ఇరిగేషన్ డీఈఈ కృష్ణారెడ్డి.,
జిల్లా కలెక్టర్ జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులు.

పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 06)

పరిగి సబ్ డివిజన్ ఇరిగేషన్ డీఈఈ కృష్ణారెడ్డిను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025లో భాగంగా స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారిగా డీఈఈ కృష్ణారెడ్డి ను నియమించారు. ఎన్నికల విధుల లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అనధికారికంగా గైర్వాజరు కావడం పట్ల జిల్లా కలెక్టర్ (జిల్లా ఎన్నికల అధికారి) ప్రతీక్ జైన్ సీరియస్ అయ్యారు. దీంతో డిఈఈ కృష్ణారెడ్డిను విధుల నుండి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారి చేశారు. అదే విధంగా జిల్లాలోని అన్ని రిటర్నింగ్ అధికారులు ఎన్నికల విధులు సక్రమంగా, సమర్థవంతంగా నిర్వర్తించాలని నిర్లక్ష్యం వహించకుండా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్

● డా.బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

● కుల్కచర్ల మండలంలో ఘన నివాళి



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06):

భారత రాజ్యాంగ రూపకర్త,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పలువురు రాజకీయ నేతలు కొనియాడారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలో దళిత యువశక్తి యువజన సంఘం మండల అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ పరిగి బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు, రాష్ట్ర దళిత సంఘాల నాయకులు ఎర్రవండ్ల రాములు, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య,:మాజీ ఎఎంసి చైర్మన్ లు హరికృష్ణ, తుప్పలి వెంకటేశం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడు నాగని వెంకట్ రాములు, మాజీ ఎంపిటిసిలు వార్వల్ల అంజిలయ్య, మాలె కృష్ణయ్య గౌడ్, గ్రామ ప్రధాన కార్యదర్శి శివని వెంకటయ్య, బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్, గాదె మహిపాల్, విద్యార్థి సంఘం నాయకులు శ్రీనివాస్ నాయక్, డైరెక్టర్ నాగని ఎల్లయ్య, కామన్ పల్లి వెంకటయ్య, మాజీ ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షుడు ఎర్రం రాములు, జెట్టిగల్ల వెంకటయ్య, శివాని ఎల్లయ్య, దొమ్మ బాబు, కొమ్ము అంజిలయ్య, పోతగళ్ల వెంకటయ్య, పి.గోపాల్, దండు వెంకట్, కర్రె రాములు, కర్రె వినోద్ కుమార్, డి.శ్రీను, కె.జానీ, పోతగళ్ల కృష్ణ,దొమ్మ వెంకట్, భాను, కుల్కచర్ల మండల దళిత యువశక్తి యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి...



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 6): భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వ ర్ధంతి సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని శివాజినగర్‌లో మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి దిశా దశలను చూపిన మహోన్నత వ్యక్తి అని ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మాజీ సర్పంచ్ యాలల నరేష్, నర్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్‌చైర్మన్ శ్రీరాములు, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు బషీర్, శ్రవణ్‌కుమార్, గంగాధర్, సంతోష్‌కుమార్, మణికొండ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాల్వ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి మండలంలో జోరుగా సర్పంచ్ అభ్యర్థుల ప్రచారాలు

### టంగుటూరు గ్రామంలో గెలుపే దిశగా హరిత కృష్ణారెడ్డి ఇంటిటి ప్రచారం....



శంకర్పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06) :టంగుటూరు గ్రామంలో తమ గెలిపే దిశగా హరిత కృష్ణారెడ్డి ఇంటిటి ప్రచారం నిర్వహిస్తున్నారు. తమను గెలిపిస్తే గ్రామాన్ని మండలంలోని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలబెడతామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. గ్రామంలో కావలసిన సదుపాయాలను తాము గెలవగానే అన్నిటినీ పూర్తి చేస్తామని ఓటర్లకు వివరిస్తున్నారు. ప్రజాసేవకై తమను ఆశీర్వదించి గెలిపిస్తే, రాబోయే ఐదు సంవత్సరాలు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలబెడతామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. గ్రామంలోని ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు వేసి తమను సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

### మోకిలా తండాలో గెలిపే దిశగా సర్పంచ్ అభ్యర్థి లలిత రవి నాయక్ ఇంటింటి ప్రచారం

**మోకిలా తండాకు మహర్దశ కల్పిస్తామని ఓటర్లకు హామీ**



మోకిలా తండాలో తమ గెలుపే దిశగా సర్పంచ్ అభ్యర్థి లలితా రవి నాయక్ ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. తమను ఆశీర్వదించి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామాన్ని మండలంలోని మొదటి స్థానంలో నిలబెడతామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. హైదరాబాద్ నగరానికి దగ్గరలో ఉన్న మోకిలా తండాను మరింత అభివృద్ధి చెందేలా కష్టపడతామని ఓటర్లను అభ్యర్థించారు. తండాలో ప్రజలకు కావలసిన కనీస అవసరాలను ఏర్పాటు అయ్యేలా కృషి చేస్తామని ప్రచారంలో ఓటర్లకు తెలుపుతున్నారు. గ్రామంలోని ప్రజలందరూ తమ వెనుక ఉండి ప్రజలను అభ్యర్థించారు. తమను సర్పంచ్ గా గెలిపిస్తే ఎప్పటిలాగానే ప్రజల మధ్య ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఓటరకు హామీ ఇస్తున్నారు. గ్రామంలోని ప్రజలందరూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు.

### శేరిగుడాలో గెలుపే దిశగా ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డి



మండలంలోని శేరిగూడ గ్రామంలో తమ గెలుపే దిశగా సర్పంచ్ అభ్యర్థి బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డి ప్రచారంలో దూసుకు పోతున్నారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి తమకు ఓటు వేసి గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసు కెళ్తామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న తమ ప్రాంతంలో గ్రామంలో కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రామ ప్రజలందరూ తమ వెంట ఉండి తమను సర్పంచ్ గా గెలిపించాలని, ఇప్పటిలాగా ప్రజల మధ్య ఉండి గ్రామాన్ని మండలంలోని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిపేలా కష్టపడతానని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. గ్రామంలో ప్రజలకు అవసరమయ్యే ప్రతి అభివృద్ధి పనులను పూర్తిచేసేలా తమకు అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గ్రామ ప్రజలందరూ కత్తెర గుర్తుకు ఓటు వేసి తమను గ్రామ సర్పంచ్ గా గ్రామానికి సేవ చేసే అదృష్టాన్ని తమకు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

### గోపులారం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో గెలుపే దిశగా ప్రచారాన్ని కొనసాగిస్తున్న కుంటి భీమేష్



మండలంలోని గోపులారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కుంటి భీమేష్ ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామంలోని మిగిలి ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. గతంలో తనకు ఉప సర్పంచ్ గా గ్రామానికి సేవ చేయడానికి గ్రామ ప్రజలు అవకాశం ఇచ్చారని, ఇప్పుడు కూడా గ్రామానికి సేవ చేసే అదృష్టాన్ని గ్రామ ప్రజలు సర్పంచు రూపంలో తనకు అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న తమ ప్రాంతంలో గ్రామంలో కావాల్సిన సదుపాయాలను ప్రజలకు అందించడానికి తాను కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల మధ్య ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గ్రామ సర్పంచ్ గా ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని కల్పించాలని గ్రామ ప్రజలను అభ్యర్థిస్తున్నారు.

# కొర్రవాని తండా సర్పంచ్ పదవి ఏకగ్రీవం

- సర్పంచ్‌గా ఆంబోత్ చంటి నాయక్
- ఉపసర్పంచ్‌గా కొర్ర కిషన్ నాయక్



ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ చంటి నాయక్



ఏకగ్రీవంగా ఎన్నికైన ఉపసర్పంచ్ కొర్ర కిషన్ నాయక్

మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06) : మండలంలోని కొర్రవాని తండా మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవం అయ్యింది. గ్రామ సర్పంచ్‌గా ఆంబోత్ చంటి నాయక్, ఉపసర్పంచ్ గా కొర్ర కిషన్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 8 వార్డు సభ్యులందరినీ కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారా గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. తండా అభివృద్ధికి కృషి చేస్తానని ఏకగ్రీవంగా ఎన్నికైనా సర్పంచ్ అభ్యర్థి చంటి నాయక్ తెలిపారు. తనపై నమ్మకంతో సర్పంచ్‌గా ఏకగ్రీవానికి సహకరించిన తండా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించాలి...





మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 6): మణికొండ మున్సిపల్‌లోని సాయిరాం కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ మరియు లాలమ్మ గార్డెన్స్ కూడలి సమీపంలో తర చు ట్రాఫిక్ సమస్య జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రాంతంలో వైన్ షాప్, హోటల్ మరియు బార్ అండ్ రెస్టారెంట్ నెలకొన్న సందర్భంగా విపరీతమైన ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో మణికొండ బిఆర్‌ఎస్ నాయకులు సీతారాం దూళిపాళ నాయకులతో కలిసి రంగారెడ్డి జిల్లా అబ్కారి డిపార్ట్‌మెంట్ డిప్యూటి కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దారిలో అంబులెన్స్ వాహనం లేక ఫైర్ ఇంజన్‌లాంటి అత్యవసర వాహనాలు వెళ్లాలంటే నరకం అనుభవించాలని అన్నారు. ఎలా అయినా సమస్యను పరిష్కరించాలని కొరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు యాదయ్య, సత్యనారాయణ, నర్సింహరావు, నాయకులు కుంభగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, సుమనళిని తదితరులు పాల్గొన్నారు.

# మైసిగండి గ్రామపంచాయతిలో 7 వార్డులు ఏకగ్రీవం

**★ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డుసభ్యులను సత్కరించి అభినందించిన కాంగ్రెస్ సీనియర్‌నేతలు**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 06):కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతిలో 7 వార్డులకు ఈ నెల 5 నాటికి నామినేషన్ దాఖలు చేసిన పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో పోటీలో ఉన్న 7 వార్డుసభ్యులు ఏకగ్రీవం అయ్యారు. ఈసందర్భంగా మైసిగండి గ్రామపంచాయతి 2 వార్డుసభ్యురాలుగా కె.యమున చందన్, 4ఇవ వార్డుసభ్యులుగా కె. హీరాసింగ్‌నాయక్, 5వ వార్డుసభ్యులుగా సభావట్ వినోద్‌కుమార్, 6వ వార్డుసభ్యులుగా యం. రవి, 7వ వార్డుసభ్యురాలుగా శారదరాజు, 8వ వార్డుసభ్యులుగా బాలులాల్, 9వ వార్డుసభ్యులుగా ధోనిబన్సీలాల్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏకగ్రీవ వార్డుసభ్యులను శనివారం టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్‌నేత జాటావత్ జవహర్‌లాల్‌నాయక్, మాజీ సర్పంచ్ తులసీరాంనాయక్



తదితరులు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు తులసీరాంనాయక్, నాయకులు రూప్‌సింగ్, అమ్రునాయక్, నరేస్, యాదగిరి, రాజు, బోణి, శంకర్, మల్లేష్, చందన్, అమర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ఎన్నికల ఖర్చు పర్యవేక్షణాధికారిగా రవీందర్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 06): కడ్తాల్ మండల సాధారణ ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణాధికారిగా రవీందర్‌ను నియమించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి, సహాయ ఎన్నికల అధికారిణి సుజాతనాయక్ తెలిపారు. గ్రామపంచాయతి ఎన్నికల్లో పోటీచేసే సర్పంచ్, వార్డుసభ్యుల అభ్యర్థులు తమ ఖర్చులకు సంబంధించి ఖర్చుల వివరాలను మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10గంటల నుండి పర్యవేక్షణాధికారి అందుబాటులో ఉంటారని ఆమె వివరించారు. అదేవిధంగా ఈనెల 9న అధికారుల శిక్షణ కార్యక్రమం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ సుజాతనాయక్ తెలిపారు.

## ఇమ్లా బాయిని గెలపించకుందాం...

# తండాను అభివృద్ధి పరుచుకుందాం



పెద్దేముల్ మండల ఓంలానాయక్‌తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు.

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 06)**:
పెద్దేముల్ మండల ఓంలానాయక్ తండా గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఇమ్లా బాయిని భారీ మెజార్టీతో గెలపించుకోని ఓంలానాయక్ తండాను అన్ని విధాల అభివృద్ధి పరుచు కుందామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల ఓంలానాయక్ తండాలో సర్పంచ్ అభ్యర్థి ఇమ్లా బాయితో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించాలన్నారు.

సర్పంచ్ అభ్యర్థి ఇమ్లా బాయితో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గోని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. భారీ మెజార్టీతో గెలపించాలని సీనియర్ నాయకులు ఓటర్లను కోరాడు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, తండాలు, గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ పాలనల్లో తప్ప కాంగ్రెస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు గెమ్యానాయక్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.



బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఇమ్లా బాయి

## సంగెంకలాన్‌లో అరాచకాలు, దౌర్జన్యాలు

# ఈ ఎన్నికలతో అంతమవుతాయి





**తాండూర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 06)**:
సంగెంకలాన్‌లో అరాచకాలు,దౌర్జన్యాలు ఈ ఎన్నికలతో అంతం అవుతాయని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కోన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం తాండూరు మండలంసంగెం కలాన్,కోట్‌బాస్‌పల్లి,జిన్‌గుర్తి గ్రామాలలో పర్యటించి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మీనాక్షిని,స్వరూప వెంకట్ రాంరెడ్డి, జినుగుర్తి చరణ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం గుండాయిజం రౌడీయిజం చేయడం ఎంత వరకు న్యాయం అన్నారు. రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలకు కొనసాగుతున్నాయని అన్నారు.పెళ్లయిన ఆడపడుచులకు తులం బంగారం ఎక్కడా అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, రామ లింగారెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతి ఎన్నికల నిర్వహనకు

# అన్ని విధాల సన్నద్దం



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్‌కుమార్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 06)**:
గ్రామ పంచాయతి, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాద్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నదం కావాలని అదనపు కలెక్టర్ సుధీర్‌కుమార్ సూచించారు. శనివారం తొలి విడుతగా కోడంగల్, బషీరాబాద్, బొంరెస్ పేట, దౌల్తాబాద్, దుద్యాల, పెద్దేముల్, తాండూరు,యాలాల మండలాలల్లో ఈ నెల 11న ఎన్నికలు జరుగుతున్నట్లు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రతన్‌సింగ్, ఎంఈఓ నర్సింగ్‌రావుతో తదితరులు పాల్గోన్నారు.

## ప్రజల్లో విశ్వాసం కలిగించేందుకే ఫ్లాగ్ మార్చ్

## కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి



**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 6)**: ప్రజల్లో విశ్వాసం కలిగించడమే ఫ్లాగ్ మార్చ్ ముఖ్య ఉద్దేశమని కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శనివారం కొడంగల్ మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రావుల్‌పల్లి, అంగడిరైచూర్, రుద్రారం, హస్నాబాద్, పర్సాపూర్ గ్రామాల్లో పోలీసు సిబ్బంది, టీజీఎస్పీ (తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్), ఏఆర్ (ఆర్మ్‌డ్ రిజర్వు) పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా, అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజల సహకారం అవసరం అన్నారు. పోలీసు యంత్రాంగం ప్రజలకు ఎల్లవేళాల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజల్లో ధైర్యాన్ని పెంచి ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జీవీ.సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతి ఎన్నికలు సజావుగ

# జరిగేల అందరు సహకరించాలి

- పెద్దేముల్ ఎస్ఐ శంకర్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 06)**:




ఈ నెల 11న జరుగు గ్రామ పంచాయతి ఎన్నికలు సజావుగా జరిగేల నాయ కులు, ఓటర్లు, ప్రజలు సహకరించాలని పెద్దేముల్ ఎస్ఐ శంకర్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పంచాయతి ఎన్నికలు సజావుగా, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇప్పటి వరకు 53 కేసుల్లో 130 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలన్నారు.ఎన్నికల సమయంలో ఏలాంటి గోడవలు చేయరాదని, ఏ మైన గోడవులు చేస్తే చట్టం తమపని అది చేస్తుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

## ఏకగ్రీవ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06):తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో జరుగుతున్న భారీ ఏకగ్రీవ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదని జల్ పల్లి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం జల్ పల్లి జిహెచ్ఎంసి పరిధి ఎర్రకుంటలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో నిర్వహిస్తున్న ఏకగ్రీవ ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి, ఎన్నికల చట్టానికి పూర్తిగా విరుద్ధమని అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ డబ్బు బలం, అధికార దుర్వినియోగం, రాజకీయ ఒత్తిడితో చేస్తున్న ఎన్నికల ఇంజినీరింగ్ కు స్పష్టమైన నిదర్శనం అని అన్నారు. మొదటి విడతలోని 395 గ్రామ పంచాయతీల్లో ఏకగ్రీవ ఎన్నికలు జరగడం, వాటిలో 357 స్థానాలు కాంగ్రెస్ మద్దతుదారులకే దక్కడం యాదృచ్ఛికం కాదా అని ఆయన ఆరోపించారు. కోటి అభ్యర్థులను బెదిరించి డబ్బులు ఇచ్చి బ్లాక్ మెయిల్ చేసి, నామినేషన్లు ఉపసంహరింప చేశారు. ఇది ప్రజల ఓటు హక్కుని హరించడమే అని ధ్వజమెత్తారు. బ్యాలెట్ పేపర్లతో జరుగుతున్న ఈ ఎన్నికల్లో కూడా పారదర్శకత లేకపోవడం దుర్మార్గమని, రాష్ట్ర ఎన్నికల సంఘం కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి లొంగిపోయిందని షర్ఫుద్దీన్ హామేద్ తీవ్రంగా విమర్శించారు. అన్ని గ్రామాల్లో పూర్తి పోటీ ఉండేలా చూడాలని, లేకపోతే గ్రామీణ ప్రజాస్వామ్యం పూర్తిగా నాశనమవుతుందని సూచించారు.



# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి : అధ్యక్షులు సున్నపు ప్రవీణ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 6) ః డాక్టర్ బీఅర్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని సందర్భంగా శనివారం చేవెళ్లలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశ ప్రజలు గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి డా.బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఆలోచనలు, ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. బాబా సాహెబ్ కృషి, పట్టుదలతో ఉన్నత చదువులను అభ్యసించి కేంద్ర ప్రభుత్వంలో తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారన్నారు. దేశ భవిష్యత్తుకు దశదిశానిర్దేశించిన వ్యక్తి డా.బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, జిల్లా అధ్యక్షులు మాచన్‌పల్లి రామస్వామి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంచెంద్రయ్య, ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బ్యాగరి ప్రభాకర్, మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, కావలి గణేష్, ఎస్ఎఫ్ఐ అధ్యక్షకార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, బ్యాగరి అరుణ్‌కుమార్, సీపీఎం డివిజన్ అధ్యక్షులు అల్లి దేవేందర్, యువజన సంఘం సభ్యులు బ్యాగరి భాస్కర్, రవీందర్, సున్నపు నర్సింలు, బ్యాగరి ప్రవీణ్, బ్యాగరి అజయ్, నవీన్, యాదగిరి, మల్లేష్, డానియల్ తదితరులు ఉన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు జయశంకర్‌గౌడ్, కృష్ణాగౌడ్, చీర శ్రీనివాస్, బండారి చంద్రశేఖర్‌రెడ్డి, పాగ వెంకటేష్, చాకలి శ్రీనివాస్, దామోదర్, మహేశ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి, బాల్‌రాజ్, లక్ష్మినారాయణ, జయసింహారెడ్డి తదితరులు ఉన్నారు.



# అంబేద్కర్ అందరివారు

### –పామెన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 6) ః అట్టడుగు వర్గాల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు భారత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని పామెన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్‌రెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా శనివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సమాజంలో నెలకొన్న అంటరానితనంపై జీవితాంతం పోరాడిన మహనీయుడని, ఆయన చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. అంబేద్కర్ కొందరివాడు కాదని, అందరివాడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పామెన మాజీ ఉపసర్పంచ్ బ్యాగరి సరళవిజయ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, నాయకులు ఎర్ర గోపాల్, కరుణాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# పోటీ చేస్తాడని ఓటే లేకుండా చేశారు

▶▶ ఏకంగా ఊరినే మార్చేశారు ▶▶ బాధితుడు ఎండి సలీం ఆవేదన



ఓటరు జాబితాతో బాధితుడు సలీం



Issued Under RTI-ACT 2005

GOVERNMENT OF TELANGANA

REVENUE DEPARTMENT

[illegible]

| | | |
|---|---|---|
| 2 | Copy of who requested to shift/change the place, | The form was submitted by Sri MD. Amjad, mobile no. 9912046247 & epic no. XKH2100006 |
| 3 | BLA - BLO request letters from 01.04.2024 to till date. | NIL |

This is submitted for kind information [illegible] necessary action.

Yours Faithfully

AERO&Tahsildar

Farooqnagar Mandal

ఓటును మార్చిన వ్యక్తి వివరాలు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 1): ఎన్నికల్లో తనకు అడ్డు వస్తాడనో లేక తను అడ్డంగా ఉన్నాడనో భావించిన ఓ ప్రబుద్ధుడు ఓటరుకు ఎలాంటి సమాచారం లేకుండా అతని ఓటును ఏకంగా మరో ఊరికి అక్రమ రీతిలో మార్పిడి చేసిన ఘనుడి ఉదంతం ఇది. ఓటర్ బాధితుడు తన ఓటు మరో గ్రామంలో ఉందని తెలుసుకొని లబోదిబో మంటున్నాడు. పకడ్బందిగా ఓటును పక్క ఊరికి మార్పించి తాను మాత్రం ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్న వ్యక్తి ఉదాంతంపై బాధితుడు సలీం శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఫరుక్‌నగర్ మండలం కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన ఎండి సలీం అనే యువకుడు స్థానిక దేవిగ్రాండ్ హోటల్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తనకు జరిగిన అన్యాయాన్ని వివరించాడు. ఎంతో కాలంగా గ్రామంలో ఉన్న తన ఓటు హక్కును అక్రమ పద్ధతిలో తనను ఎన్నికల్లో పోటీ చేయకుండా మరో గ్రామానికి మార్చి రాజ్యాంగ స్వేచ్ఛకు పూర్తిగా వ్యతిరేకంగా వ్యవహరించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. గ్రామంలో ఓటర్ జాబితాలో ఉన్న తన పేరును మండలంలోని మొగలిగిద్ద గ్రామానికి ఓటు మార్పిడి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో సదరు వ్యక్తి ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా పోటీ చేసేందుకు ఆసక్తిగా ఉండడంతో జాబితాలో పేరు కనిపించకపోయోసరికి ఆందోళనకు గురయ్యాడు. తన ఓటు జాబితాలో లేదని తెలుసుకోని అధికారులను సంప్రదించాడు. మండల రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా ఆ తర్వాత ఆర్డీవో కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద తన ఓటు మొగిలిగిద్ద గ్రామానికి బదిలీ అయిందని తెలుసుకున్నాడు. అదే గ్రామానికి చెందిన షా జిరాక్స్ సెంటర్ ఆన్‌లైన్ కమ్యూనికేషన్ సంటర్ నుండి సలీం ఓటును మొగిలిగిద్దకు మార్చే విధంగా దరఖాస్తు చేశాడు. ఓటరుకు సంబంధం లేకుండా సలీం ఓటును ఇతర గ్రామానికి మార్చిన విషయం అధికారులు ఇచ్చిన సమాచారం ద్వారా తెలుసుకొని షాక్ అయ్యాడు. ఎన్నికల్లో తను స్వేచ్ఛగా ఓటు వేయకుండా తన గ్రామంలో వార్డుకు పోటీ చేయకుండా తన హక్కును హరించిన అంజాద్ అనే వ్యక్తిపై ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పోలీసులకు కూడా ఫిర్యాదు చేయబోతున్నట్లు తెలిపారు. ఇతనిపై చట్టపరంగా కేసు నమోదు చేయించి చర్యలు చేపట్టాలని బాధితుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాడు. అతని కమ్యూనికేషన్ సెంటర్ ద్వారా చాలా మంది ఓట్లను తన స్వార్థ ప్రయోజనాల కోసం మార్పిడి చేశడని ఇతనిని విచారిస్తే మరిన్ని ఆన్‌లైన్ మోసాలు బయటపడుతాయని తెలిపారు. ఇలాంటి వ్యక్తిపై ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టాలని లేకపోతే ఎన్నికల్లో అక్రమ పద్ధతిలో గెలిచే అవకాశం ఉందని, ప్రజలను కూడా మోసం చేసే ఆస్కారం ఉందని బాధితుడు వాపోయాడు. ఇలాంటి వ్యక్తిని గ్రామస్థులు కూడా దూరం పెట్టాలని, ఈ ఎన్నికల్లో అతన్ని ఓడించాలని బాధితుడు పిలుపునిచ్చాడు. కంసాన్‌పల్లిలో ఐదో వార్డులో అంజాద్ పోటీ చేస్తున్నడని బాధితుడు మీడియాకు వివరించాడు. ప్రస్తుతం మొగిలిగిద్దలో తన ఓటు ఉండడంతో ఆ గ్రామస్థులు తనను ఓటు వేయాల్సిందిగా కొంతమంది అభ్యర్థులు అడుగుతున్నారని సలీం వాపోయారు.

## అంబేద్కర్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

### –సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో అంబేద్కర్ వర్ధంతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 6) ః డా.బీఆర్ అంబేద్కర్‌ను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ అత్తెల్లి శశిపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ రెహానా అన్నారు. శనివారం సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... నేటి విద్యార్థులు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. దేశంలో అన్ని కులాలకు, మతాలకు స్వేచ్ఛ, స్వతంత్ర్యం అందించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# పల్గుతాండ గ్రామపంచాయతిలో 5 వార్డులు ఏకగ్రీవం




ఏకగ్రీవ వార్డుసభ్యురాలు జ్యోతి రవినాయక్‌ను సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 06): మాడ్గుల మండలం పల్గుతాండ గ్రామపంచాయతిలో 8 వార్డులకు గాను 5 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ఈ మేరకు శనివారం ఆర్కపల్లి గ్రామపంచాయతి క్లస్టర్‌లో నామినేషన్ల పరిశీలన సందర్భంగా గ్రామపంచాయతి పరిధిలో 5వార్డులకు నామినేషన్లు దాఖలు చేసిన పలువురు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో 2వ వార్డుసభ్యురాలుగా మేరావత్ జ్యోతిరవినాయక్,4వ వార్డుసభ్యురాలిగా బాణావత్ స్వప్నశ్రీనునాయక్, 5వ వార్డు సభ్యురాలిగా మేరావత్ స్రవంతి చందునాయక్, 6వ వార్డుసభ్యురాలిగా జాటావత్ విజయ హరినాయక్, 7వ వార్డుసభ్యులుగా జాటావత్ పాండునాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డుసభ్యులను తాండనాయకులు బానావత్ మహేందర్‌నాయక్, మేరావత్ నంద్యానాయక్, జటావత్ రతన్‌సింగ్, మేరావత్ కిషన్‌సింగ్, బాణావత్ శ్రీధర్, నేనావత్ రవీందర్, బాణావత్ జబ్బార్, మేరావత్ రాహుల్ తదితరులు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.



పల్గుతాండ ఏక గ్రీవ వార్డుసభ్యులను అభినందిస్తున్న తాండవాసులు, నాయకులు

# పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలోనే గ్రామాలు అభివృద్ధి

● సాకమొల్ల శివను భారీ మెజార్టీతో గెలపిద్దాం ● మాజీ సర్పంచ్ హైదర్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 06):

తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, పెద్దేముల్ మండల రెగోండి గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాకమొల్ల శివను భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని రెగోండి మాజీ సర్పంచ్ హైదర్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండల రెగోండి గ్రామంలో మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పర్యటించారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందన్నారు. సర్పంచ్ అభ్యర్థి సాకమొల్ల శివతో పాటు 7వ వార్డు బీఆర్ ఎస్ అభ్యర్థి అఫ్రోజ్ హైదర్, మాజీ సర్పంచ్ హైదర్‌తో పాటు పలువురు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. భారీ మెజార్టీతో గెలపించాలని పెద్దేముల్ మండల రెగోండి మాజీ సర్పంచ్ హైదర్ ఓటర్లను కోరారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పదుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి సాకమొల్ల శివతో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు.

7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి అఫ్రోజ్ హైదర్‌లను మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగ లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పల్లెలు అన్ని విధాల అభివృద్ధి చెందాయన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో రెగోండి నాయకులు



రెగోండి మాజీ సర్పంచ్ హైదర్



7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి అఫ్రోజ్ హైదర్

# ఉంగరం గుర్తుకు ఓటు వేద్దాం...
# మమత శ్రీనివాస్ గౌడ్‌ను గెలపిద్దాం...

● మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి... ● మాజీ ఎంపీటీసీ బక్కమ్మ

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 06):

పెద్దేముల్ మండల అడ్కిచెర్ల గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కావెలి మమత శ్రీనివాస్ గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలపించాలని అడ్కిచెర్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బక్కమ్మలు అన్నారు. శనివారం పెద్దేముల్ మండల అడ్కిచెర్ల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మమత శ్రీనివాస్ గౌడ్‌తో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. సర్పంచ్ అభ్యర్థి మమత శ్రీనివాస్ గౌడ్‌తో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని గెలిపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుం దన్నారు. భారీ మెజార్టీతో గెలపించాలని సీనియర్ నాయకులు ఓటర్లను కోరారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, తండాలు, గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పదుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ పాలనల్లో తప్ప కాంగ్రెస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మమత శ్రీనివాస్ గౌడ్



మాజీ ఎంపీటీసీ బక్కమ్మ



మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి

# రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 06):

రైతులు పండించిన ప్రతి దాన్యం గింజను కొనుగోలు చేయాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో తాండూరు డీసీఎంఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంను తనికి చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ మాట్లాడుతూ రైతుల నుండి కొనుగోలు చేసిన దాన్యంను ట్యాకింగ్ చేసిన విధంగా రైస్ మిల్లులకు వెంటనే తరలించవలసిందిగా సెంటర్ ఇన్‌చార్జ్ నజీర్‌కు ఆదేశించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం ఖరీదు చేయడం జరుగుతుం దన్నారు. రైతులకు ఇబ్బందులు రాకుండా గోనే సంచులు, లారీలు అందుబాటుల్లో ఉంచుకోవాలని తెలియచేశారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా చుడాలన్నారు.



పెద్దేముల్ మండల మంబాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రంను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ వారితో పాటు డీఎంసీఎస్ మురళీ కృష్ణ,డీఎస్ఓ సుదర్శన్, వివిధ గ్రామాల రైతులు ఉన్నారు.

### ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా
# అధికారులు కృషి చేయాలి...

● జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు షేక్ యాష్మీన్ బాషా



అధికారులకు పలు సూచనలు చేస్తున్న జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు షేక్ యాష్మీన్ బాషా

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06)

ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు కృషి చేయాలని జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు షేక్ యాష్మీన్ బాషా అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని కామునిపల్లి ఎన్నికలకు సంబంధించి స్క్రుటినీ మరియు ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి క్షుణంగా పరిశీలించాలని, ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ ఎలాంటి పొరపాట్లు జరుగకుండా స్క్రూటీ ని సజావుగా జరిగేలా చూడాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు ఉన్నాయా లేదా అని నిశితంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, నోడల్ అధికారులు, స్థానిక అధికారులు ఉన్నారు.

### ఎస్పీ చేతుల మీదుగా మెమెంటో
## అందుకున్న హెూంగార్డ్ కుమ్మరి వెంకటయ్య...

పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 06) తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ 63వ రైజింగ్ డే వేడుకల సందర్భంగా వికారాబాద్ జిల్లా పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా పరిగి పోలీస్ స్టేషన్‌లో హెూంగార్డ్‌గా విధులు నిర్వహిస్తున్న కుమ్మరి వెంకటయ్య శనివారం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా (ఐపీఎస్) చేతుల మీదుగా మెమెంటో అందుకున్నారు. ఎస్పీ చేతుల మీదుగా మెమెంటో అందుకోవడం చాలా సంతోషంగా ఉందని హెూం గార్డ్ కుమ్మరి వెంకటయ్య సూర్య న్యూస్‌తో తన ఆనందాన్ని పంచుకున్నారు.



జిల్లా ఎస్పీ చేతుల మీదుగా మెమెంటో అందుకుంటున్న హెూం గార్డ్ కుమ్మరి వెంకటయ్య

### ఎస్పీ చేతుల మీదుగా మెమెంటో అందుకున్న
## రాష్ట్ర హెూంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రటరీ చాంద్ పాషా

వికారాబాద్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 06) తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ 63వ రైజింగ్ డే వేడుకల సందర్భంగా వికారాబాద్ జిల్లా పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హెూంగార్డ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చాంద్ పాషా క్రమశిక్షణతో విధులు నిర్వహించినందుకు గాను శనివారం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా (ఐపీఎస్) చేతుల మీదుగా మెమెంటో అందుకున్నారు. ఎస్పీ చేతుల మీదుగా మెమెంటో అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన తన ఆనందాన్ని పంచుకున్నారు.





# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు షేక్ యాష్మిన్ బాష

పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 06). గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు షేక్ యాష్మిన్ బాష శనివారం ఆయా మండలాల్లో పర్యటించి ఎన్నికలకు సంబంధించి స్కృటినీ మరియు ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కుల్క చెర్ల మండలం కాముని పల్లి క్లస్టర్, పరిగి మండలం రంగా పూర్ క్లస్టర్ నందు స్కృ టిని పరిశీలించి తగు సూచనలు చేశారు. అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి క్షుణంగా పరిశీలించాలని, ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ ఎలాంటి పొరపాట్లు జరుగకుండా స్క్రూటి ని సజావుగా జరిగేలా చూడాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు ఉన్నాయా లేవా అని నిశితంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అబ్జర్వర్ వెంట డిఆర్ డి ఓ శ్రీనివాస్, నోడల్ అధికారులు, స్థానిక అధికారులు ఉన్నారు.





# అప్పుడు పనులు చేస్తే లీడర్.. ఇప్పుడు పైసలు ఖర్చు పెడితే లీడర్

- పైసలే ఇప్పుడు పదవులకు ప్రామాణికం
- డబ్బులు లేకుంటే రాజకీయాలకే పనికిరారు
- తామే అభ్యర్థులమని డబ్బున్నోళ్ల ప్రకటనలు



మంచాల, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 06) : ఎంత కష్టపడి పనిచేస్తే.. అప్పటికి ఎలక్షన్‌ల అంత పలుకుబడి పెరుగుతుందని ఒకప్పుడు రాజకీయాలలో వాడే పదం. కానీ ఇప్పుడు అలాంటి పదానికి నిర్వచనమే మారిపోయి.. డబ్బు ఎంత ఖర్చు పెడితే పరపతి పెరిగి మొత్తంగా అప్పుడు పనులు చేసేటోడు లీడర్.. ఇప్పుడు పైసలు ఖర్చు పెట్టెటోడే లీడర్ అనే విధంగా తయారైంది రాజకీయ చదరంగం. ఒకప్పుడు నిజాయితీగా పనులు చేసేవారు లీడర్లుగా చలామణి అయితే మారిన పరిస్థితుల కారణంగా పైసలున్నోళ్లే లీడర్లుగా మారిపోయారు. గతంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు పనులు చేయించిన వారిని ప్రజలు నాయకులుగా గుర్తిస్తే, ధనవంతులు, డబ్బులు ఖర్చు చేసేవారు, గ్రామాలలో కటౌట్‌లు ఏర్పాటు చేసుకొని షోపుటాప్ చేసేటోళ్లే నాయకులమని వాళ్లకు వాళ్లే ప్రకటించుకొని చుట్టూ నలుగురు ఉండేటట్టు వ్యవహరిస్తున్నారు.

★ ఒకప్పుడు మాటతోనే.. ప్రస్తుతం డబ్బు లేనిదే లేదు

గతంలో జరిగిన ఎన్నికలలో నాయకుల గుణగణాలు , రాజకీయ చతురతను గుర్తించి నాయకులకు ఎన్నికలలో ప్రజలు ఓట్లేసేవారు. కాలక్రమేణా అది కాస్త మారిపోయి ఎన్నికలలో ఎక్కువ డబ్బులు ఎవ్వరు ఖర్చు చేస్తారో వారే విజేతలనే విధంగా తయారైంది రాజకీయ రణరంగం. ఒకప్పుడు కేవలం మాట కోసమే ఓటేస్తే .. నేడు డబ్బులిస్తేనే అన్నట్టుగా తయారైంది రాజకీయ సమాజం.

★ గతంలో బడా నాయకుల చుట్టూ.. ప్రస్తుతం మేమే అన్నట్లు

ఒకప్పుడు ఎన్నికలొస్తే ఒక ఆరు నెలల ముందు నుండే గ్రామాలలో హడావుడి కనిపించేది. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తమకు అవకాశం కల్పించాలని ఆశావాహులు బడా నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండేవారు.

## కేవలం మాటకు కట్టుబడి ఓట్లేస్తుంటిమి

★ రావుల పాపయ్య, మంచాల గ్రామస్థుడు



మాకు కావాల్సిన పనులు చేసే లీడర్‌కు ఓట్లేస్తుం టిమి. ఒక్క రూపాయి కూడ తీసుకోక పోతుంటిమి. మం దు, డబ్బులు పం చుడు ఉండక పోతుండే , ఇప్పుడు పని చేసుడు ఏమి లేదు. పైసలున్నోళ్లే లీడర్లు అయి తుండ్రు.

## డబ్బులకు ప్రలోభపెట్టి నాయకులు అయితుర్రు

★ ఏర్పుల రాములు, మంచాల గ్రామస్థుడు



ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన లేకుండా పోయింది. కేవలం పైసలు ఖర్చు చేసి లీడర్లు అయి తుండ్రు. కేవలం డబ్బు లకు ప్రలోభపెట్టి ఓట్లకు పోతుండ్రు . ప్రజలకు పనిచేసే నాయకులు తయా రవ్వాలి.

# ఎంఐఎం మెప్పు కోసమే కాంగ్రెస్ నిర్ణయాలు.. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి






బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06): తెలంగాణ ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని 27 అర్బన్ మున్సిపాలిటీలను జిహెచ్ఎంసీలో విలీనం చేస్తూ ప్రభుత్వం విడుదల చేసిన తాజా జీవోలో భాగంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను చార్మినార్ సౌత్ జోన్‌లోకి మార్చిన నిర్ణయంపై తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బడంగ్‌పేట్ కో బచావో" పిలుపుతో మహాధర్నా నిరసన నిర్వహించారు. ప్రజల అభిప్రాయం పక్కనబెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన చేవెళ్ల ఎంపీ, బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి పలువురు నేతలు హాజరయ్యారు. బడంగ్‌పేట్‌ను చార్మినార్ జోన్‌లో కలిపే నిర్ణయం ప్రజల అభిలాషను విస్మరించేదని, విచ్చేసిన నేతలు పేర్కొన్నారు. ఎంఐఎం పార్టీ అభిప్రాయానికి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగుతోందని తీవ్రస్థాయిలో విమర్శించారు.

ప్రభుత్వం మెజారిటీ ప్రజల భావాలను గౌరవించి, ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రజావ్యతిరేక నిర్ణయాలకు రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారు,అని హెచ్చరించారు. చార్మినార్ విలీనంతో బడంగ్‌పేట్ అభివృద్ధి మరో 20 సంవత్సరాలు వెనుకబడిపోతుందినీ,రంగారెడ్డి జిల్లా ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు పేర్కొన్నారు. చార్మినార్ జోన్‌లో విలీనం బడంగ్‌పేట్ అభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారుతుందని తెలిపారు. స్థానిక ప్రజలు ప్రశాంత జీవనం కోసం ఈ ప్రాంతానికి వచ్చిన తరుణంలో తిరిగి పాతబస్తీ జోన్‌లో కలపడం వారి భావాలను దెబ్బతీయడమేనని ఆయన అన్నారు. బడంగ్‌పేట్‌ను వెంటనే ప్రత్యేక జోన్‌గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ కోరారు. బడంగ్‌పేట్ బంద్‌ను విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు, సంఘాలు ఈ మహాధర్నాలో బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ నాయకులు, వివిధ కాలనీ అధ్యక్షులు, కుల సంఘాల నేతలు భారీగా పాల్గొని తమ మద్దతును తెలిపారు. బడంగ్‌పేట్ విలీనం నిర్ణయం చుట్టూ ఆగ్రహం ఉద్ధృతం అవుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం ఈ విషయంపై స్పష్టమైన స్పందన ఇవ్వాలని ప్రజలు తీవ్రంగా కోరుతున్నారు.

## జిపి ఎన్నికలను ప్రవర్తన నియామవాళికి అనుగుణంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 06): జిల్లాలో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రవర్తన నియామవాళికి అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లాలో బహుళ దశల గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో, మునుపటి దశల్లో పోలింగ్ పూర్తయినప్పటికీ వెంటనే ఎన్నికల నియమ నిబంధనలు పూర్తి కావని ఆయన తెలిపారు. జిల్లాలో మూడు దశలుగా నిర్వహిస్తున్న గ్రామపంచాయతీలో ఎన్నికలకు సంబంధించి చివరి దశ పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియామవళి వర్తిస్తుందని ఆయన తెలిపారు. జిల్లాలోని సంబంధిత గ్రామీణ ప్రాంతాల పరోక్ష ఎన్నికలు పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తన నియామవళి అమలులో ఉండదని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తించే విధంగా అభ్యర్థులు , రిటర్నింగ్ అధికారులు జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు.

## డా.బిఆర్ అంబేద్కర్ ఆశయసాధనకై కృషిచేద్దాం

- వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్
- మార్కెట్ కమిటీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు



వికారాబాద్,మేజర్‌న్యూస్(డిసెంబర్ 06)ఃడా.బీఆర్ అంబ్కేదర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. శనివారం వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవమైన అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశం, డైరెక్టర్లు మిర్యానం సురేష్, రాజు నాయక్, వట్టం నర్సిములు,నాయకులు రహీం,గజేందర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 06 ) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం తుర్కయంజాల్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ చెక్క బాల్ నర్సింహా, జనరల్ సెక్రెటరీ గుడ్ల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ ఖానాపురం దాస్, బీజేపీ రాష్ట్ర నాయకులు బచ్చిగళ్ళ రమేష్, తుర్క యంజాల్ మాజీ వార్డు సభ్యులు బాలరాజ్, మైనార్టీ నాయకులు పైసల్ బాయ్, బీఆర్ఎస్ నాయకులు కొత్త కురుమ శ్రీశైలం, మేతరి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ మరణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కారణం...

## బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్



**వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06):** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించి వాటిని అమలు చేయలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం అమాయక బిసి యువకుడు సాయి ఈశ్వర చారి ప్రాణాలను బలి తీసుకుందని బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం ఉదయం స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరుడు సాయి ఈశ్వర చారి మృతికి బిసి నాయకులు శ్రద్ధాంజలి ఘటిం చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి కమీషన్ మాజీ సభ్యులు ఎన్.శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ... బిసిలు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నారని, మేమంతో -మాకంతా అనే నినాదంతో ఉన్నారని, మీరు చేసిన కుల గణనలో కూడా బిసి లు 56 శాతం పైగా ఉంటే ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించారని, మిమ్మల్ని 42 శాతం ఎవరు అడిగారని ప్రశ్నించారు.మీరు 42 శాతం ఆశ చూపి నేడు పంచాయతీ ఎన్నికలలో 17 శాతం రిజర్వేషన్లు కూడా అమలు పరచలేదని,మీ స్వంత నియోజకవర్గం పలు మండలాల్లో 11,13 శాతం రిజర్వేషన్లు కూడా ఇవ్వ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాయి ఈశ్వర చారి మరణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ లు కారణం అని వారి పైన కేసు నమోదు చేయాలి అని అయన అన్నారు.

బిసిలు అందరూ తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం చేసి స్థానిక సంస్థలలోనే కాదు, విద్యా, ఉద్యోగాల్లో, చట్ట సభలలో కూడా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు వచ్చే వరకు పోరాటం చేయడం జరుగుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి రిజర్వేషన్లు సాదించుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు గుడిసె లక్ష్మణ్, తెలంగాణ జేఏసీ జిల్లా మాజీ చైర్మన్ కే. శ్రీనివాస్, యాదగిరి యాదవ్,బి ఆర్ శేఖర్,లక్ష్మణ్ రావు,గోపాల్,రాజశేఖర్,కోడి లక్ష్మణ్, గంగూలు యాదవ్,సురేష్ గౌడ్,లాలయ్య, విజందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ముందుగా సాయి ఈశ్వర్ చారి చిత్రపటానికి పూలమాలలు వేసి,మౌనం పాటించి నివాళులర్పించారు.

# ఉంగరం గుర్తుకు ఓటు వేదాం...
# సుశీల వీరప్పను భారీ మెజార్టీతో గెలపిద్దాం...

● గాజీపూర్ మాజీ సర్పంచ్ వీరప్ప

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 06)ః పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తలారీ సుశీల వీరప్ప గుర్తు ఉంగరం. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపిద్దామని గాజీపూర్ మాజీ సర్పంచ్ తలారీ వీరప్ప అన్నారు. శనివారం పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి తలారీ సుశీలతో పాటు వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నియకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు.అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించాలని ఓటర్లను కోరారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. భారీ మెజార్టీతో గెలపించాలని సీనియర్ నాయకులు మైపాల్‌రెడ్డి , సాయులు గౌడ్‌తో పాటు పలువురు ఓటర్లను కోరాడు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ పాలనల్లో తప్ప కాంగ్రెస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి తలారీ సుశీలతో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి తలారీ సుశీల వీరప్ప

# అయ్యప్ప మాల దారుల అవమానంపై ఆందోళన

● క్షమాపణ చెప్పిన కళాశాల ప్రిన్సిపల్



**ఘట్‌కేసర్‌రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06) :** హిందువుల మనోభావాలను కించపరిస్తే సహించేది లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన రెడ్డి హెచ్చరించారు. జిహెచ్ఎంసి పోచారం సర్కిల్ పరిధి నారపల్లి దివ్యానగర్ లోని నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల అయ్యప్పమాల ధరించిన విద్యార్థులను అధ్యాపకులు బలవంతంగా దుస్తులు తీయించి కళాశాల యూనిఫారం వేయించారనే ఆరోపణలతో శనివారం కళాశాల గేటు ముందు అయ్యప్ప మాల దారులు, బీజేపీ-హిందు సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సుదర్శన రెడ్డి మాట్లాడుతూ హిందువుల మనోభావాలను కించపరి స్తే అస్సలు సహించం. ఇతర మతాల వారికి ఇష్టమైన దుస్తులు అనుమతిస్తారు.. అయితే అయ్యప్పమాల దారులపై వివక్ష ఎందుకు చూపుతున్నారు? అని ప్రశ్నించారు. మాల తీయించిన అధ్యాపకులు, సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనల నేపధ్యంలో కళాశాల ప్రిన్సిపల్ రమేష్ వచ్చి బీజేపీ నాయకులు, హిందు సంఘాల ప్రతినిధులకు క్షమాపణ చెప్పడంతో ఉద్రిక్తత చల్లారింది. అనంతరం పోలీసులు ఆందోళనకారులను అక్కడి నుంచి పంపించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పవన్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గొంగళ్ల బాలేష్, నాయకులు జైపాల రెడ్డి, శ్రీనివాస్, రాము యాదవ్, బసవ రాజు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, అయ్యప్ప మాలదారులు పాల్గొన్నారు.

# సువర్ణ ధన్‌సింగ్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం...

● తండాను అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందాం
● మాజీ ఎంపీటీసీ సభ్యుడు ధన్‌సింగ్




పెద్దేముల్ మండల ఊరేంటితండాల్లో సర్పంచ్ భరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థి సువర్ణ ధన్‌సింగ్ కత్తెర గుర్తు



మాజీ ఎంపీటీసీ ధన్‌సింగ్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 06)ః పెద్దేముల్ మండల ఊరేంటితండా గ్రామంలో బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సువర్ణ ధన్‌సింగ్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించుకోవాలని మాజీ ఎంపీటీసీ సభ్యుడు ధన్‌సింగ్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండల ఊరేంటితండా గ్రామంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు ఇంటింట ప్రచారం నిర్వహించి సువర్ణ ధన్‌సింగ్‌ను మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. సువర్ణ ధన్‌సింగ్‌ను గెలపించి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలన్నారు. తండాలు అభివృద్ధి చెందాలంటే తప్పకుండా ఓటు వేయాలని, గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాల న్నారు. ము ఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమ స్య రాకుండ చుసుకోవచ్చన్నారు. సర్పంచ్ అభ్యర్థి సువర్ణ ధన్‌సింగ్‌తో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. కరుణాటక సరిహద్దులో ఉన్న తండాను అన్ని విధాల అభివృద్ధి చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో తండా నాయ కులు, యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం హాజరు విధానాన్ని స్వాగతిస్తున్నాం...

● సమగ్ర శిక్షా ఉద్యోగులకు సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి ● సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు గాంగ్యా నాయక్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06):** తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఎం రేవం త్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు గాంగ్యా నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల కు ప్రవేశ పెట్టబోతున్న ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం హాజరు విధానాన్ని స్వాగతిస్తూ గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల విషయంలో పేస్కేల్, ఉద్యోగ భద్రత అమలు చేస్తూ పేస్ రికగ్నిషన్ సిస్టం హాజరు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగు ల విధుల పట్ల నియమ నిబంధనలు ఏ విధంగా అయితే నిర్ణయం తీసుకుని అమలుచేస్తుందో అదే విధంగా సమస్యల పరిష్కారంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని చిత్తశుద్ధితో అమలు చేయాల న్నారు. ఉద్యోగు లను రెగ్యులరైజ్ చేస్తానని ఇచ్చిన హామీలు రెండు సంవత్స రాలు దాటిన కూడా సమస్యల పరిష్కారంలో సీఎం చొరవ చూపకపోవడం, సమస్యలను పరిష్కరించాలని అడిగితే ఇది సెంట్రల్ గవర్నమెంట్ పరిధిలోకి వస్తుంది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి రాదని చేతులు దులుపుకున్నారని ఇది చాలా బాధాకరమన్నారు. మేము రాష్ట్ర విద్యాశాఖలో భాగమై ప్రభుత్వ ఆదేశాలతో విద్యాశాఖ అభివృద్ధికై సేవలు అందించడం జరుగుతుందని, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నామని, పెరిగిన ధరలకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సర్పంచ్ స్థానాలకు 40 మంది అభ్యర్థులు వార్డు సభ్యుల స్థానాలకు 258 మంది బరిలో నిలిచారు : ఎన్నికల అధికారి ఎంపీడీవో కుసుమ మాధురి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 06)ఆమనగల్లు మండలంలోని గ్రామ పంచాయతీలకు నిర్వహిస్తున్న ఎన్నికలలో 12 సర్పంచి స్థానాలకు 40 మంది, 92 వార్డులకు 258 మంది బరిలో ఉన్నట్లు మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో కుసుమ మాధురి చెప్పారు. శనివారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మండలంలోని కోనాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి బెల్లంకొండ శ్రీలత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆమె ప్రకటించారు. అదేవిధంగా మండలంలో 20 వార్డులకు సభ్యులు ఏకగ్రీవమైనట్లు ఆమె వివరించారు.

# చార్మినార్‌లో విలీనం ప్రక్రియ మానుకోవాలి

## ★బడంగ్ పేట్ లో అఖిలపక్ష నాయకులతో కలిసి నిరసనలో పాల్గొన్న ఎడ్ల వాసుదేవారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను చార్మినార్ లో కలిపే విలీన ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని వైయస్సార్ సిపి రాష్ట్ర నాయకులు ఎడ్ల వాసుదేవారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న మున్సిపాలిటీల విలీన ప్రక్రియలో భాగంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను చార్మినార్ లో విలీనం చేయొద్దని నిరసిస్తూ, శనివారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట అఖిలపక్ష నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడలతో ఇష్టానుసారంగా మున్సిపాలిటీలను, మున్సిపల్ కార్పొరేషన్ లను విలీనం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం కు వత్తాసు పలుకుతూ, ఆ పార్టీకి బానిసగా మారిందన్నారు. ప్రభుత్వం ఈ విధంగానే ప్రవర్తిస్తే వచ్చే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విలీన ప్రక్రియ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సూచించారు. అలా కాని పక్షంలో పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు నిరసన తెలపడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీటీడీ ఎల్ఐసి మెంబర్ సుమన్ గౌడ్, జైపాల్ రెడ్డి, సురేందర్, సుధీర్, సిద్ధు, నవీన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# చన్‌వెళ్లి, మీర్జాగూడ సర్పంచులు ఏకగ్రీవం



సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే



చన్‌వెళ్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 6) : చేవెళ్ల మండలంలోని చన్‌వెళ్లి, మీర్జాగూడ గ్రామాల సర్పంచులు ఏకగ్రీవం అయ్యాయి. చన్‌వెళ్లిలో 10వార్డులకు 9వార్డులు ఏకగ్రీవం కాగా 1వార్డు(8వ వార్డు)కు ఎన్నికలు జరగనున్నాయి. మీర్జాగూడ గ్రామంలో సర్పంచ్ పర్వేద సుష్మామల్లేష్‌తో పాటు 8వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. చన్‌వెళ్లి సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండన్నగారి ప్రభాకర్‌రెడ్డి ఏకగ్రీవం కావడంతో స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆయనను శాలువాతో సన్మానించి అభినందించారు. గ్రామస్తుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గ్రామస్తులందరికి నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని బాధ్యత నీపై ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల సోసైటీ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, గుండాల రాములు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## స్వయం ఉపాధితో యువత ముందుకు సాగడం అభినందనీయం : రాష్ట్రఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి





ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 06)స్వయం ఉపాధి పథకాల తో యువత ముందుకు సాగడం అభినందనీయమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటుచేసిననాగుల ఫ్లెక్సీ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పథకాలు చేపడుతూ తమకు నచ్చిన ఉపాధి అవకాశాలను ఎంచుకొని స్వతహాగా జీవించడమే కాకుండా ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ మరో కొంతమంది నిరుద్యోగులకు ఉపాధి ని చూపించడం ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నాగులు నాయక్, ,సైదుల్ గౌడ్,సతీష్,,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అసమానతలు లేని నవ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి : టిడిపి రాష్ట్ర నాయకుడు యాదిలాల్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 06)అసమానతలు లేని నవ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిడిపి రాష్ట్ర నాయకుడు, ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండే కార్ యాదిలాల్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం యాదిలాల్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో పేదలకు నేడు పంచాయతీ ఎన్నికల్లో అవకాశాలు లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ పలాలు పేదల దరిచేరినప్పుడే అంబేద్కర్ కు అసలైన నివాళి అని యాదిలాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర జిల్లా నాయకులు ఖండే సత్యనారాయణ, అర్థం నరసింహ, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నతనం నుంచే అంబేద్కర్ భావజాలాలు

## –అంబేద్కర్‌కు నివాళులర్పించిన చరిత,నివేధిత





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 6) : డా.బీఆర్ అంబేద్కర్ భావజాలాలను బాల్యం నుంచే తమ పిల్లలకు చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ అందిస్తున్నారు. డా. బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం సున్నపు చరిత, సున్నపు నివేధితలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డా. బీఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదవాలని, సమాజంలో మంచిపేరు తెచ్చుకోవాలని తల్లిదండ్రులు దీవించారు. బాల్యం నుంచి అంబేద్కర్ భావజాలాలను చిన్నారులకు అందిస్తున్న ప్రవీణ్‌ను పలువురు అభినందించారు.

# 18 నెలల కూతురితో సహా తల్లి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06):18 నెలల కూతురితో సహా తల్లి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన దిలీప్ ఆంచల్, ఒక నెల క్రితం తన బావమరిది ప్రకాష్ బంజారేతో కలిసి జీవనోపాధి కోసం భవన కార్మికుడిగా పనిచేయడానికి, తన భార్య రామేశ్వరి అంచల్(20), 18 నెలల కూతురు పూజతో కలిసి ఛత్తీస్గడ్ నుండి మహేశ్వరం మండలం, ఇమామ్ గూడకు వచ్చారు. ఈనెల 6న ఉదయం 7:గంటలకు దిలీప్ ఇంట్లో ఉన్నప్పుడు, అతని భార్య, కుమార్తె ఇంటి బయట ఉన్నారు. కొంత సమయం తర్వాత దిలీప్ బయటికి వచ్చి చూడగా అతని భార్య, కుమార్తె కనిపించలేదు. దీంతో దిలీప్ తన భార్య, కూతురు గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ఆచూకీ కాన రాలేదు. అయితే తన భార్యను, కూతురుని, చత్తీస్గడ్ ప్రాంతానికి చెందిన హితేష్ అనే వ్యక్తి తీసుకెళ్లి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ దిలీప్ పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# మీర్జాగూడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## –ఏకగ్రీవ సర్పంచ్ పర్వేద సుష్మామల్లేష్



ఏకగ్రీవ సర్పంచ్ పర్వేద సుష్మామల్లేష్

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 6) : మీర్జాగూడ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఏకగ్రీవ సర్పంచ్ పర్వేద సుష్మామల్లేష్ అన్నారు. గ్రామస్తులంతా తనను ఏకగ్రీవం చేశారని, గ్రామస్తుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పనిచేస్తానని తెలిపారు. జన్మనిచ్చిన ఊరి రుణం తీర్చుకునే సమయం వచ్చిందన్నారు. పార్టీలకతీతంగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులు చేపడుతానని చెప్పారు. గ్రామంలో చెత్త ట్రాక్టర్, నీటి సరఫరాకు ట్యాంకర్‌ను కొనుగోలు చేస్తానని తెలిపారు. గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలు, ప్రజాసమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాని అర్హులకు అందిస్తానని తెలిపారు. తనను ఏకగ్రీవం చేసిన గ్రామస్తులకు కృతజ్ఞతలు చెప్పుతున్నట్లు చెప్పారు.

# ట్యాంకుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి : మున్సిపల్ కమిషనర్ శంకర్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 06)వాటర్ ట్యాంకుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ శంకర్ సూచించారు. శనివారంఅమృత్ పథకం లో మున్సిపాలిటీకి మంజూరైన ఐదు వాటర్ ట్యాంకుల నిర్మాణంలో భాగంగా విద్యానగర్, పద్మశాలి కాలనీ లలో నిర్మిస్తున్న వాటర్ ట్యాంకులు, పైప్ లైన్ ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. పనులను వేగవంతం చేసి మార్చ్ 31 లోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ లను ఆదేశించారు.

# హిందూ సాంప్రదాయాలను గౌరవించాలి...

● అయ్యప్ప మాల ధరించిన విద్యార్థుల మనోభావాలను నల్ల మల్లారెడ్డి కాలేజీ దెబ్బతీసింది...
● అయ్యప్ప మాల విద్యార్థుల వివాదం..
● నారపల్లి నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో ఉద్రిక్త వాతావరణం...
● కళాశాల ప్రిన్సిపల్ బహిరంగ క్షమాపణ..
● బీజేవైఎం మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పవన్ రెడ్డి డిమాండ్





మేడిపల్లి ,మేజర్ న్యూస్ (డిసెంబర్ 6):అయ్యప్ప స్వామి మాల వేసుకున్న విద్యార్థులపై కాలేజీ యాజమాన్యం అనుచితంగా వ్యవహరించిందన్న ఆరోపణలతో నారపల్లి నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం ఉద్రిక్తవాతావరణం నెలకొంది.

బీజేవైఎం మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బండారు పవన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు కాలేజీని ముట్టడించడంతో పరిస్థితి ఉద్వేగభరితంగా మారింది. 'స్వామియే శరణం అయ్యప్ప, 'జై శ్రీరామ్' నినాదాలతో కాలేజీ ప్రాంగణం మార్మోగిపోయింది.

కాలేజీ గేట్లు మూసివేయడంతో కార్యకర్తలు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులూ–బీజేవైఎం కార్యకర్తల మధ్య తోపులాట చోటుచేసుకుంది. కొందరు కార్యకర్తలు అడ్డంకులను దాటి కాలేజీ ఆవరణలోకి ప్రవేశించడంతో పరిస్థితి క్షణాల్లో ఉద్రిక్తమైంది. ఇందుకు స్పందించిన పోలీసులు అదనపు బలగాలను మోహరించారు. ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,..నల్ల మల్లారెడ్డి కాలేజీలో ఇదే తరహా ఘటనలు తరచూ జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. అయ్యప్ప మాల ధరించిన విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవ హరించిన సిబ్బంది, యాజమాన్యం తీరుపై మండిపడ్డారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకో వాలని, లేకపోతే మరింత తీవ్రమైన ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఉద్రిక్తత నేపథ్యంలో బీజేవైఎం, హిందూ సంఘాల ప్రతినిధులతో చర్చిం చిన కాలేజీ యాజమాన్యం చివరకు సంఘటనకు కారణమైన ప్రిన్సిపల్ రమేష్‌ను విద్యార్థుల సమక్షం లో బహిరంగ క్షమాపణ చెప్పించాల్సి వచ్చింది. ఇకపై హిందూ సాంప్రదాయాలను దెబ్బతీసే చర్యలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటా మని, అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర స్టడీ సర్కిల్ కన్వీనర్ కన్నెబోయిన రాము యాదవ్, హిందూ జేఏసీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గీతారం, జిల్లా జనరల్ సెక్రటరీ గోన శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ గోంగుల్ల బాలేష్, సెక్రటరీ జైపాల్ రెడ్డి, ఘట్కేసర్ మండల అధ్యక్షులు బసవరాజ్ గౌడ్, పీర్జాదిగూడ కార్పొరేషన్ ఈస్ట్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులపై అన్యాయం జరిగితే ఉద్యమాన్ని మరింత ముమ్మరం చేస్తామని, హక్కుల కోసం పోరాటం యువమోర్చా కర్తవ్యమని పవన్ రెడ్డి స్పష్టం చేశారు.

## సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 06): సాంకేతిక విద్యా నైపుణ్యాలను పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తుందని ఏసీఈ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి తెలిపారు. ఘట్కేసర్, అంకుషాపూర్ లోని ఏసీఈ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఆయన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌లో భాగంగా ఏసీఈ కళాశాలకు టీంలో 6 మంది విద్యార్థుల చొప్పున 20 టీంలు ఈ నెల 8న నిర్వహించే 36 గంటల హ్యాకథాన్లో పాల్గొంటారని తెలి పారు. హ్యాకథాన్ 8న ఉదయం 8 గంటలకు ప్రారంభమై 9న రాత్రి 9 గంటలకు పూర్తి అవుతుందన్నారు. కేంద్రప్రభుత్వ రంగ సంస్థల నుంచి సమస్యలు తీసుకోని స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ లో పరిష్కారం చూపుతారని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యా లను వెలికి తీయడానికి జాతీయస్థాయి హ్యాకథాన్ లు ఎంతగానో దోహదపడుతాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 5 ఇంజనీరింగ్ కళాశాలలకు హ్యాకథాన్ ఆతిత్వం ఇస్తుందని, అందులో ఏసీఈ కళాశాల ఒకటని గుర్తు చేశారు. పవర్ గ్రిడ్, మ్యాథ్ వర్క్స్ సంస్థలు ఇచ్చేటువంటి సాంకేతిక సమస్యలకు విద్యార్థులు పరిష్కారాలు కనుగొంటారని తెలిపారు. ఈ హ్యాకథాన్ లో ప్రతిభను చాటిన విద్యార్థులకు మూడు టీంలకు 4.5 లక్షల నగదు బహుమతి ఉంటుందన్నారు. అంతేకాకుండ విద్యార్థుల స్వయం ఉపాధి, కొత్త స్టార్టప్లకు కేంద్ర ప్రభుత్వంతో పాటు ప్రైవేటు సంస్థలు సహకారం అందిస్తున్నాయని తెలిపారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మమత రావు, సిఎస్ఓ హెచ్ఓడి సారధి. అధ్యాపకులు కొండల్ రావు, ఎవో విజయ్ కుమార్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి

## తాండూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి



పెద్దేముల్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెందర్ 06): తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు, పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఎస్.జితేందర్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ పంచాయతి కాంగ్రెస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పడగల్ల బుజ్జమ్మ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని ఎస్.జితేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దారాసింగ్ సమక్ష్యంలో ప్రచారంలో నిర్వహించారు. 1వ వార్డు నుండి 12వ వార్డు వరకు కాంగ్రెస్‌పార్టీ బలపరచిన అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలువబోతున్నారన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని పలు వార్డులల్లో నాయకులు, కార్యకర్తలతో కలసి పర్యటించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతాయన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి పడగల్ల బుజ్జమ్మను మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో పేదలకు అన్ని విధాల పథకాలు అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి పడగల్ల బుజ్జమ్మ నాయకులు కోహీర్ రవి శంకర్, విద్యాసాగర్, ఎల్లారెడ్డి, ప్రవీన్‌కుమార్, శోభరాణి, ఎర్ర బాలప్ప, రాము నాయక్,రియాజ్, దాసరి నర్సిములు, చందు, సాయులు, మీనాజ్, ముజీప్, నహీంతో వార్డు సభ్యులు పడగల్ల జ్యోతి, పింజరి ఎగ్బాల్, పాటు తదితరులు పాల్గోన్నారు.



తాండూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్‌ఎస్. జితేందర్‌రెడ్డి

## జర్పుల రాందాస్‌ను బారీ మెజార్టీతో గెలపిద్దాం...

### – కందనెల్లితండాను అభివృద్ధి చేసుకుందాం



పెద్దేముల్ మండల కందనెల్లితండాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్న దృశ్యం



పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెందర్ 06): పెద్దేముల్ మండల కందనెల్లితండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జర్పుల రాందాస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని కందనెల్లితండా గ్రామ పెద్దలు తెలియచేశారు. శనివారం పెద్దేముల్ మండలంలోని కందనెల్లి తండాలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువ కులు, కార్యకర్తలతో కలసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. కందనెల్లితండా జర్పుల రాందాస్‌ను భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు.

అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు తండాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతుం దన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధ్దిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చేసుకోవచ్చన్నారు. సర్పంచ్ అభ్యర్థి జర్పుల రాందాస్‌తో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. అధికార ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో తండాల రూపు రేఖలు మార్చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసిన డాక్టర్ రాజు నాయక్



యాచారం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 5): యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పెరుమాళ్ల లక్ష్మమ్మ శనివారం రోజు ఉదయం మరణించింది. సమాచారం తెలుసుకున్న నంది వనపర్తి బి ఆర్ ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు నాయక్ 10000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందచేసి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విలపిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చుతూ అధైర్య చెందవద్దని, అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఒంగురు రాజు, ప్రధాన కార్యదర్శి చందు,
బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశం, నాయకులు కొండపురం జంగయ్య, గౌర శేఖర్, నిట్టి బీరప్ప, భూపతి శివ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు గురుకులంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

## అంబేద్కర్ సేవలను వివరించిన ఆవుల సైదులు, అశోక్ కుమార్



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబరు 06) భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి పురస్కరించుకొని కొని శనివారం కందుకూరు ఎస్సీ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీకాంత్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు వెలకట్టలేనివని, ప్రతి విద్యార్థి అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద కుటుంబంలో పుట్టి, చిన్నప్పుడు ఎన్నో కష్టాలను, అవమానాలను ఎదుర్కొన్నాడని, చదువు మాత్రమే తనకు సమాజంలో గొప్ప గౌరవం ఇవ్వగలదని నమ్మి గొప్ప చదువులు చదివి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవడంతో పాటు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశానికి మొదటి న్యాయ శాఖ మంత్రిగా సేవలందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దక్కిందన్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అశోక్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని, వారు భారతదేశానికి చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, సతీష్, రామకృష్ణారెడ్డి, రావుల శ్రీను, మోహన్, రంగారావు, రమేష్, రేచల్ రాజేశ్వరి వసంత శ్రీలత మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లిడాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం నవయుగ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు

కార్యక్రమంలో నవ యుగ యూత్ అధ్యక్షులు ఉదయ్ కిరణ్, ఉపాధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్య దర్శి రాకేష్,గడ్డం అనిల్, కోశాధికారి గిరి, కాంగ్రెస్ పార్టీ కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు గాదే కుమార్, యూత్ సభ్యులు, గ్రామ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.




# శివాజీ నగర్ కాలనీ పార్క్ స్థలాన్ని కాపాడాలని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన కాలనీ అసోసియేషన్ సభ్యులు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 06 ) : తుర్కయంజాల్ సర్కిల్ పరిధిలోని కమ్మగూడ శివాజీ నగర్ కాలనీలోని సుమారు 3000 గజాల పార్కు స్థలాన్ని గతంలో కొంతమంది కబ్జా చేయడంతో శివాజీ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మున్సిపల్ కమీషనర్ కు పిర్యాదు చేశారు.దీంతో రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు పార్క్ చుట్టూ వేసిన కడీలను తొలగించారు.ఇదే విషమై కాలనీ సభ్యులు శనివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు.అనంతరం కాలనీ సభ్యులు తుర్కయంజాల్ సర్కిల్ పరిధిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ నగర్ కాలనీలో కబ్జాకు గురైన 3000 గజాల పార్కు స్థలాన్ని పూర్తి స్థాయిలో కాపాడి ప్రజల అవసరాలకు వినియోగించేలా చూడాలని అన్నారు.ఈ విషయమై ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఫిర్యాదు చేశామని, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి పార్కు స్థలాన్ని కాపాడుతామని హామీ ఇచ్చారన్నారు.ఇక ముందు పార్కు స్థలాన్ని ఎవరు కబ్జా చేయకుండ ఆ పార్కు స్థలము చుట్టు ప్రహరి గోడ నిర్మించాలని, ప్రజల అవసరాలకు కమ్యూనిటి హాల్ ను నిర్మించాలని అధికారులను కాలనీవాసులు కోరారు.కాలనీలో డ్రైనేజి సిస్టమ్ బాగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ కాలనీలో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో శివాజీ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వల్లపు భాస్కర్ రెడ్డి, కొండ సుధాకర్ రెడ్డి, బండ శ్రీనివాస్ రెడ్డి, కసిరెడ్డి శేఖర్ రెడ్డి, సత్యం గౌడ్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రయాణికులకు తాత్కాలిక చర్యలు చేపట్టిన ఆర్జీఐఎ ఎయిర్‌పోర్ట్




శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06) : ఇటీవల నుంచి జరుగుతున్న ఎయిర్‌లైన్ అంతరాయాల వల్ల ఇబ్బంది పడుతున్న ప్రయాణికులకు తోడుగా నిలవడానికి జిహెచ్ ఐఏఎల్, టిజిఎస్ ఆర్టీసీ కలిసి ముందుకొచ్చాయి. తాత్కాలిక చర్యగా, నిన్నటి నుంచే ఆర్జీఐఏ నుండి ప్రత్యేక టీజీఎస్ ఆర్టీసీ బస్సులను అందుబాటులోకి తెచ్చారు. ప్రయాణికులు ఇంటికి లేదా తమ తదుపరి గమ్యస్థానాలకు కొంతైనా తక్కువ ఒత్తిడితో చేరుకోవచ్చన్న ఉద్దేశించి ఈ చర్యలు చేపట్టారు. అరైవల్ ర్యాంప్ పిల్లర్ నంబర్ 08 వద్ద నుంచి రెండు స్లీపర్ బస్సులు బయలుదేరుతాయి: ౖ చెన్నై %–% 1430 గంటలకు (?2110 ప్రతీ వ్యక్తికి)
ౖ బెంగళూరు %–% 1445 గంటలకు (?1670 ప్రతీ వ్యక్తికి) సాయంత్రం 1800 గంటల నుండి రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం దిశగా అదనపు బస్సులు జోన్ డి నుంచి నడుస్తాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రయాణికుల ఆత్మస్థైర్యం, సౌకర్యం దృష్టిలో పెట్టుకుని ఈ సంయుక్త ప్రయత్నం ప్రయాణికులకు కొంత ఉపశమనాన్ని అందించాలన్న నిజమైన ఉద్దేశంతో చర్యలను చేపట్టారు.

# ఘనంగా అయ్యప్ప పదునెట్టాంబడి మహా పడిపూజ



కందుకూరు, మేజర్ న్యూస్ ( డిసెంబరు 11): కందుకూరు మండలం ధన్నారం గ్రామానికి చెందిన మచ్చునూరి మల్లప్ప 18వ మహా పడిపూజ ఎ్ా బ,ˇ వ ం గా నిర్వహించారు. శ్రీశ్రీ కేశవ గురుస్వామి అమృత హస్తాలతో మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ధన్నారం ఆంజనేయ స్వామి ప్రాంగణం మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. పూజా కార్యక్రమం లో మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజా కార్యక్రమంలో సన్నిధానం అయ్యప్ప మాలదరణ స్వాములు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సామాజిక సమరసత దివాస్

## ఏబీవీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి




కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కందుకూర్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. శనివారం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలలో సామాజిక సమరసత దినోత్సవం హాస్టల్లో నిర్వహించడం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి పరిషత్ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ...ఈ దేశంలో పుట్టడం మన అందరి అదృష్టమని 17 వందల సంవత్సరాలుగా అస్పృశ్యత వల్ల అవమానాలకు గురవుతున్న హిందువుల సమానత్వం కోసం అంబేద్కర్ జన జాగరణ ఉద్యమం చేశారని పేర్కొన్నారు. ప్రపంచంలో జరిగిన అనేక ఉద్యమాలు సామాజిక సమానత్వం కోసం జరిగిన ఫ్రెంచ్ విప్లవం, అమెరికాలో తెల్లవారితో సమానంగా నల్లవారి సమాన హక్కుల కోసం జరిగిన ఉద్యమం,రష్యా, చైనాలలో జరిగిన కమ్యూనిస్టు ఉద్యమాలలో లక్షలాది మంది చనిపోయారని అన్నారు. పెద్ద రక్తపాతం జరిగింది కానీ ఈ దేశంలో సమానత్వం సామాజిక సమ సమానత ఉద్యమంలో ఉద్యమాలలో సామాజిక సమ సమానత ఉద్యమాలలో చుక్క రక్తం కూడా రాలలేదని తెలిపారు. ఈ సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపడానికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారని, వారిని ఆదర్శంగా తీసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసిస్తూ మనం కూడా ఈ దేశం కోసం ఈ దేశంలో ఉన్నటువంటి రుగ్మతలను రూపుమాపడానికి పనిచేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భార్గవి. శంషాబాద్ విభాగ్ హాస్టల్ హాస్టల్ కన్వీనర్ జ్యోతి ప్రసాద్, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ భాను ప్రసాద్, అమరేందర్, మణికంఠ, కిరణ్ ఉపాధ్యాయులు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దతూప్రలో గతంకంటే మెరుగైన అభివృద్ధిని సాధిస్తాం

## సర్పంచ్ అభ్యర్థి చిటికెల పద్మవెంకటయ్య



శంషాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 06) : పెద్ద తూప్ర గ్రామాన్ని గతం కంటే మెరుగైన అభివృద్ధిని సాధించి చూపిస్తానని పంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిటికెల పద్మా వెంకటయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెరుతుపరి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గ్రామ ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉంటూ పెద్ద గ్రామ అభివృద్ధి కోసం అన్ని విధాల చర్యలు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతి కోసం తనదైన శైలిలో చర్యలు తీసుకొని గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడతానని ఆమె ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. గతంలో గ్రామాభివృద్ధి చూసి నన్ను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకుంటారని గ్రామ ప్రజలను కోరారు. నిరంతరం ప్రజలతో మమేకమై నిరంతరం గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతున్న నాయకులను పెద్ద తుప్పర ప్రజలు అక్కున చేర్చుకుంటారని ఆమె అన్నారు. నాబలం బలగం గ్రామ ప్రజలు ఈనెల 11న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో పెద్ద తుప్పర గ్రామ ప్రజలు నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# సుల్తాన్ పల్లి గ్రామాభివృద్ధిలో నేను మందుంటా

## సర్పంచ్ అభ్యర్థిగా కాసుల బాల్రాజ్ గౌడ్




శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06) : శంషాబాద్ మండల పరిధిలోని సుల్తానపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసులు బాల్రాజ్ గౌడ్ ప్రచారం ముమ్మరం చేశారు. ఇంటింకి గడపగడపకు ప్రచార వేగం పెంచారు. సుల్తాన్పల్లి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సుల్తాన్ పల్లి గ్రామాభివృద్ధిలో నేను మందుంటూ... అవసరమైన మేరకు అభివృద్ధిలో ముందుకు సాగిస్తానని ప్రజలకు అవగాహన కల్పించి ఎన్నికల ప్రచారంలో సాగిపోతు... నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలియచేశారు.

# పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలోనే తండాలు అభివృద్ధి

● కత్తెర గుర్తుకు ఓటు వేద్దాం ...
సాహిత్ర జైరాం నాయక్‌ను గెలపిద్దాం ...
● తండాను అభివృద్ధి పరుచకుందాం

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 06):

మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలోనే తండాలు అన్ని విధాల అబివృద్ధి చెందాయని,పెద్దేముల్ మండల జైరాంతండా (తట్టెపల్లి) గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాహిత్ర జైరాంనాయక్ ను భారీ మెజార్టీతో గెలపిద్దామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం పెద్దేముల్ మండల జైరాంతండా (తట్టెపల్లి) గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి సాహిత్ర జైరాంనాయక్‌తో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించాలన్నారు. సర్పంచ్ అభ్యర్థి సాహిత్ర జైరాంనాయక్‌తో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గోని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. భారీ మెజార్టీతో గెలపించాలని సీనియర్ నాయకులు ఓటర్లను కోరాడు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, తండాలు, గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ పాలనల్లో తప్ప కాంగ్రెస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.




# పెద్దేముల్‌లో నువ్వా - నేనా

● జోరుగ ప్రాచారం ●గతంలో ఇద్దరు ఒకే పార్టీకి చెందిన అభ్యర్థులు ● వలస దారులకే టికెట్లు ఇచ్చారని గ్రామంలో ఆరోపనలు ● తలలు పట్టుకుంటున్న నాయకులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 02):

పెద్దేముల్ గ్రామ పంచాయతి సర్పంచ్ బరిలో పోటి చేస్తున్న ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు గతంలో ఒకే పార్టీకి చెందిన వారు. ఇద్దరు మండలంలో పలుకుబడి ఉన్న నాయకులు. గతంలో ఒకరు కోటపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా, మరోకరు మండల పార్టీ అధ్యక్షులుగా పనిచేశారు. వీ రిద్దరు సుమారు రెండేళ్ల నుండి కాంగ్రెస్ పార్టీ అధికారం నుండి మండలంలో ముఖ్య నాయకులుగా పనిచేస్తున్నారు. పార్టీ కార్యక్రమంలో కూడ చురుకుగ పాల్గోన్నారు. ఒరకు టికెట్టు రాక పార్టీ మారి, మరోకరు పార్టీలో ఉంటు సర్పంచ్ బరిలో ఉన్నారు. నున్వా నేను అన్నట్లు నామినేషన్ వేశారు. సర్పంచ్ అభ్యర్థుల గుర్తింపులు రాకముందే గ్రామాలల్లో ప్రచారం జోరుగ నిర్వహిస్తున్నారు . ఇద్దరు అభ్యర్థులు అందరికి తెలసిన వారు కావడంతో గ్రామంలో ఓటర్లు తలలు పట్టుకుంటున్నారు.ముఖ్యంగా ఇరు పార్టీలల్లో వలస దారులకే టికెట్లు ఇచ్చారన్న ఆరోపనలు వినబడుతున్నాయి. ఎవరికి ఓటు వేయాలని సందిగ్ధంలో ఉన్నారు . కాగ పెద్దేముల్ సర్పంచ్ బరిలో ఉన్న దాసరి నర్సిములు, పడగల్ల బుజ్జమ్మలు అప్పట్లో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి అనుచరులు. వారు పార్టీలు మారడంతో వీరు కూడ అప్పట్లో పార్టీలు మారి కాంగ్రెస్ గూటికి చేరారు. ప్రస్తుతం దాసరి నర్సిములకు కాంగ్రెస్ నుండి అవకాశం దొరకక పోవడంతో బీఆర్ఎస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్ష్యంలో చేరి పోటి చేయనున్నారు. ఇద్దరు నామినేషన్ వేసిన నాటి నుండి వారు ప్రతి ఇంటి, ప్రతి గడపకు వెళ్లి ప్రచారం మొదలు పెట్టారు. తమకు ఓటు వేయాలని ఓటర్లను వేడుకుంటున్నారు . అయితే మండల కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం ఏది ఏమైన మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థి ఉండాలని నానా విధాల ప్రయత్నాలు చేస్తున్నారు. కాగ బీఆర్ఎస్ నాయకులు ఏది ఏ మైన మండల కేంద్రంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని ఓటర్లను కలుస్తు కోంటు ముమ్మర ప్రయత్రాలు చేస్తున్నారు. ఇంతకు పెద్దేముల్ సర్పంచ్ పీఠం ఎవరికి వర్తింస్తుందో గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సాయంత్రం అయిందంటే ఓటర్లకు సకల మర్యాదలు చేస్తున్నారు.గుర్తింపులు రాక ముందే మండల కేంద్రంలో ఇలా ప్రచారం ఉంటే గుర్తింపులు వచ్చిన తరువాత ఏలా ఉంటుందోఅంటున్నారు.

# హైదరాబాద్‌లో 30వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభం

ఖైరతాబాద్ మెజర్ న్యూస్ :

హైదరాబాద్‌లో 30వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైంది. డచ్ దర్శకుడు జెల్లె డి జోంగే రూపొందించిన ప్రేమ, వియోగం, విడిచిపెట్టడాన్ని ప్రధానంగా ఆవిష్కరించిన "మెమరీ లేన్" చిత్రాన్ని తొలి ప్రదర్శనగా చూపించగా ప్రేక్షకుల నుంచి ఉత్సాహభరిత స్పందన లభించింది. భారతదేశంలోనే యూరోపియన్ సినిమాలకు అతిపెద్ద వేదికగా నిలిచిన ఈ హైదరాబాద్ చాప్టర్‌లో ఈసారి 23 దేశాల నుంచి 23 విభిన్న చిత్రాలను ఎంపిక చేసి ప్రదర్శిస్తున్నారు. వ్యక్తిత్వం, కుటుంబ బంధాలు, ధైర్యం, మానవత్వం, ఆశ వంటి విశ్వవ్యాప్త అంశాలతో రూపొందిన ఈ చిత్రాలు డిసెంబర్ 5 నుంచి 14 వరకు ప్రసాద్ ల్యాబ్ ప్రీవ్యూ థియేటర్, శ్రీ సారథి స్టూడియోస్, అలయన్స్ ఫ్రాంసేజ్ హైదరాబాద్ వేదికల్లో ప్రదర్శించబడనున్నాయి. ఈ ఫెస్టివల్‌తో దేశవ్యాప్తంగా ఈ యు ఎఫ్ ఎఫ్ 2025 ఎడిషన్ ముగియనుంది. ఉద్ఘాటన కార్యక్రమంలో యూరోపియన్ యూనియన్ భారత ప్రతినిధి బృంద సభ్యుడు లొరెన్జో పారుల్లీ, శ్రీ సారథి స్టూడియోస్ చైర్మన్ ఎం.ఎస్.ఆర్.వి. ప్రసాద్, హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ అధ్యక్షుడు కె.వి. రావు, అలయన్స్ ఫ్రాంసేజ్ హైదరాబాద్ డైరెక్టర్ మాడ్ మిక్వా, తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరశంకర్, హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ శ్యాన్ జి.కే., ప్రముఖ దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో లభించిన స్పందనపై యూరోపియన్ యూనియన్ భారత రాయబారి హెర్వే డెల్ఫిన్ మాట్లాడుతూ ఈ ఏడాది భారతదేశంలో నిర్వహించిన ఈ యు ఎఫ్ ఎఫ్ అత్యంత విశేష ఎడిషన్‌గా నిలిచిందని తెలిపారు. యూరప్‌లోని విభిన్న ప్రాంతాలు, వర్గాలు, జీవన స్థితుల నుంచి వచ్చిన కథలను చెప్పే సినిమాలను చూసేందుకు ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని పేర్కొన్నారు. సినిమా కేవలం వినోదం మాత్రమే కాకుండా సామూహిక అనుభవమని హైదరాబాద్ ప్రేక్షకులు నిరూపించారని ప్రశంసించారు. ఫెస్టివల్ క్యూరేటర్ ఆర్టూర్ జబోర్స్కి 30వ ఎడిషన్ కోసం ఏ ఒక్క థీమ్‌కే పరిమితం కాకుండా యూరోపియన్ సినిమాకి చెందిన ఉత్తమ చిత్రాలను ఎంపిక చేయడం తమ లక్ష్యమని తెలిపారు. వివిధ భావాలు, దృక్కోణాలు, ప్రత్యేక కథలతో కూడిన సినిమాలను ఇంత ఆదరంతో భారత ప్రేక్షకులు స్వీకరించడమే నిజమైన ఫెస్టివల్ ఆనందమని పేర్కొన్నారు.

ఫెస్టివల్ మళ్లీ హైదరాబాద్‌కు రావడంపై హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ అధ్యక్షుడు కె.వి. రావు స్పందిస్తూ ఇది తమకు గర్వకారణమని అన్నారు. 23 దేశాల నుంచి వచ్చిన 23 సినిమాల ఎంపిక యూరప్ కథన సంప్రదాయాల వైశాల్యాన్ని ప్రతిబింబిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ 11 ఈ యు ఎఫ్ ఎఫ్ ఎడిషన్లను నిర్వహించి నగర సాంస్కృతిక వాతావరణాన్ని మరింత సమృద్ధిగా మార్చిందని చెప్పారు. ఈ ఏడాది ఈ యు ఎఫ్ ఎఫ్ లో ఆస్ట్రియా, బెల్జియం, బల్గేరియా, క్రోయేషియా, సైప్రస్, డెన్మార్క్, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, హంగేరీ, ఐర్లాండ్, లాట్వియా, లిథువేనియా, లక్సెంబర్గ్, మాల్టా, నెదర్లాండ్స్, పోలాండ్, రొమేనియా, స్లోవాకియా, స్లోవేనియా, స్వీడన్, స్పెయిన్, ఉక్రెయిన్ దేశాల నుంచి వచ్చిన చిత్రాలు ప్రదర్శించబడనున్నాయి. యూరోపియన్ యూనియన్ భారత ప్రతినిధి బృందం, సభ్యదేశాల రాయబార కార్యాలయాలు, హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ కలిసి ఈ ఎడిషన్‌ను నిర్వహిస్తున్నాయి. అన్ని చిత్రాలు ఇంగ్లీష్ ఉపశీర్షికలతో ప్రదర్శించబడతాయని, 'ముందుగా వచ్చిన వారికి ముందుగా ప్రవేశం' విధానంలో ప్రేక్షకులను అనుమతిస్తామని నిర్వాహకులు తెలిపారు. కొన్ని సినిమాలకు 18 ఏళ్లు పైబడిన వారికి మాత్రమే అనుమతి ఉన్నందున చిత్ర రేటింగ్‌ను ముందుగా పరిశీలించాలని సూచించారు. సమకాలీన యూరోపియన్ సినిమాల వైవిధ్యం, సృజనాత్మకత, మానవ అనుభవాలకు దగ్గరైన కథనాలు ఈ ఫెస్టివల్‌లో స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని వెల్లడించారు.

## జిపిఓ సంఘం జిల్లా అధ్యక్షుడిగా
## కావాలి వెంకటయ్య ఎన్నిక...



**వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06):** గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కావాలి వెంకటయ్యను ఎన్నుకున్నారు. గ్రామ పాలన అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా కావలి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శులుగా ఎం.రాజు, మొగులప్ప, మహిళా అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా సంధ్యారాణి, సీహెచ్ రాజీని, కోశాధికారిగాకె.శివ, ఉపాధ్యక్షులుగా పి.గోపాల్, బి.నర్సింహులు, శ్రీనివాస్ రెడ్డి పి.చంద్రయ్య, పద్మశ్రీ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా జానకి రాములు, శ్రీవర్ధన్, సమీర్, భీమయ్య, ప్రచార కార్యదర్శిగా మహేందర్, ప్రధాన సలహాదారుగా ఇల్లు రాంచంద్రయ్య,ఈసీ సభ్యులుగా అనిల్ కుమార్, వెంకటయ్య టి.బిచ్చప్ప, ఆంజనేయులు, రమేష్,బి.అశోక్, సాయిలు లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నూతన అధ్యక్షులు కావలి వెంకటయ్య తెలిపారు.

## బీఆర్ఎస్ నుంచి ధారూర్ టౌన్ ప్రెసిడెంట్ సస్పెండ్

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి వెల్లడి



**ధారూర్,మెజర్ న్యూస్ (డిసెంబర్ 6):** బీఆర్ఎస్ నుంచి ధారూర్ టౌన్ ప్రెసిడెంట్ గోవింద్ రాజు గౌడ్(యాత్ర గౌడ్)ను బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నందున ఈ చర్య తీసుకున్నామని వారు పేర్కొన్నారు.కావున గోవిందరాజ్ గౌడ్ (యాత్ర గౌడ్)ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడం మనందరి బాధ్యత

చందానగర్,మేజర్ న్యూస్ :

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా చందానగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ చూపించిన సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్య విలువలు కొనసాగించేందుకు మనందరం కట్టుబడి ఉండాలని ఆయన ఆశయాలను నెరవేర్చుడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హఫీజ్‌పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్, బీజేపీ నాయకులు పవన్, పాలెం శ్రీనివాస్, నవీన్, సురేందర్, శివ ప్రసాద్, సాయి చరణ్ గౌడ్, చందు, శ్రీకాంత్, ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ

దుండిగల్ మేజర్ న్యూస్ :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ సింహపురి కాలనీ బీఆర్ఎస్ నాయకులు మణి స్వగృహంలో శనివారం వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహా పడిపూజలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ బెంబడి బుచ్చిరెడ్డి, నాయకులు అశోక రెడ్డి, అంజి రెడ్డి, రాజీ రెడ్డి, దుర్గారావు, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు చిత్రా లే అవుట్ వాకర్స్ క్లబ్ నివాళులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃడా. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రా లే అవుట్ పార్క్‌లో వాకర్స్ క్లబ్ (301) చార్టర్ నెం. ( 1465) ఎల్బీనగర్ వారి ఆధ్వర్యంలో వాకర్స్, క్లబ్ సభ్యులు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలువేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రధాన కార్యదర్శి యస్. రామచంద్రరావు మాట్లాడుతూ సమాజ మార్పు కోసం ఒక వినూత్న మార్గం అవలంభించి భారత దేశాన్ని భారీ వినాశనం నుండి కాపాడిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. 1952లో కొలంబియా విశ్వ విద్యాలయం నుండి లా శాస్త్రంలో డాక్టరేట్ పొందిన అంబేద్కర్ సమాజంలో దళితులకు సముచిత గౌరవం, హక్కులు గుర్తింపు ఇవ్వాలని ఉద్యమం ప్రారంభించి ఒక జాతీయ కార్యక్రమానికి శ్రీ కారం చుట్టారని గుర్తు చేశారు. దేశానికి ప్రజలకు ఆయన చేసిన మహోన్నత మైన సేవలకు గుర్తింపుగా 1990లో భారత ప్రభుత్వం అత్యున్నత గౌరవ బిరుదు భారత రత్న ఇచ్చి జాతి సమైక్యత, చాటిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రా లే అవుట్ వాకర్స్ సీనియర్ సభ్యులు, మహిళా వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# మీర్ పేట్‌లో అంబేద్కర్ మహాపరి నిర్వాణ దినోత్సవం

### "ప్రశాంతి హిల్స్ చౌరస్తాలో బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘన నివాళులు"



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి మహాపరి నిర్వాణ దివస్ సందర్భంగా మీర్ పేట్, ప్రశాంతి హిల్స్ చౌరస్తాలో బహుజన ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల సంయుక్తంగా కలిసి మహనీయుని వర్ధంతి పురస్కరించుకొని ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం ఉపాధ్యక్షుడు దాసరి బాబు అధ్యక్షత్వం వహించారు.రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ అందరివాడు, నాయకుల భావోద్వేగ నివాళులు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి రాష్ట్రానికి, దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించారు.బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికే కాదు, అందరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు ఇచ్చిన మహనీయుడు అని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి హాజరై,

అలాగే పలువురు సంఘాల నాయకులు విశేషంగా బడంగన్ ఐక్యవేదిక అధ్యక్షుడు పాండు గౌడ్, మాలమానాడు రాష్ట్ర అధ్యక్షుడు రమేష్,

గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘు,సీపీఐ బాలాపూర్ మండల్ కార్యదర్శి శేఖర్ రెడ్డి,బహుజన కార్యదర్శి రాజలింగం,బీసీ డబ్ల్యూ నాయకులు వెంకయ్య, మల్లికార్జున్,సిఐటియు నాయకులు లక్ష్మారెడ్డి, పిల్లలమర్రి కిషన్,

మహిళా సంఘం నాయకురాలు యాదమ్మ, మాజీ కార్పొరేటర్లు బాలమణి, గంగమ్మ,వివిధ సంఘాల కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంఘం ఉపాధ్యక్షుడు దాసరి బాబు మాట్లాడుతూ..అంబేద్కర్ చూపించిన సమానత్వం, విద్య, హక్కుల సాధన మార్గం నేటికీ సమాజ నిర్మాణానికి ప్రేరణగా నిలుస్తోందని తెలిపారు.సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగం ఇచ్చిన రక్షణను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.మీర్ పేట్ లో అంబేద్కర్ మహాపరి నిర్వాణ దినోత్సవం ఏకతాటిపై అన్ని వర్గాలను కలిపిన కార్యక్రమంగా నిలిచిందినీ కొనియాడారు.

## సమసమాజ నిర్మాణం..అందరికీ సమాన అవకాశాలు

### "యావత్ ప్రపంచానికి అంబేద్కర్ ఆదర్శనీయులు"





బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06): భారత రాజ్యాంగ శిల్పి, బడుగు%-%బలహీన వర్గాల పోరాట యోధుడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పలువురు నేతలు ఘన నివాళులు అర్పించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్ పేట్, అల్మాస్ గూడ ల్లో ఆ మహనీయుని వర్ధంతినీ పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పలువురు నేతలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ చూపిన సమానత్వం, హక్కుల సాధన మార్గం యుగయుగాల పాటు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.అంబేద్కర్ ఆలోచనలు ప్రపంచానికి మార్గం, సిద్ధాంతాలు దేశానికే కాదు, ప్రపంచానికే ఆదర్శమని, ఆయన చూపిన దారి సమసమాజ నిర్మాణానికి పునాది అని అన్నారు.సమాజంలోని ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు, సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ గారేనని వారు గుర్తుచేశారు.రిజర్వేషన్ల సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వమే ముందంజ ఉందన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మెరుగైన రిజర్వేషన్ విధానాలు అమలు చేసిన ఘనత ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ కలలు కన్న భారతానికి అనుగుణంగా ప్రభుత్వ విధానాలు అమలవుతున్నాయని అభిప్రాయపడ్డారు.అంబేద్కర్ సిద్ధాంతాలు, పోరాట పంథా నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, సమానత్వం కోసం పోరాడే ధృక్పథం ప్రతి పౌరుడిలో ఉండాలని పిలుపునిచ్చారు. దేశ నిర్మాణం, సమసమాజ సాధనకు అంబేద్కర్ ఆలోచనలు నిత్యప్రేరణ అని విచ్చేసిన నాయకులు పేర్కొన్నారు.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జైభీమ్ జైభీమ్ నినాదాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి. జంగయ్య, ఎన్. మల్లారెడ్డి, కే. శ్రీధర్, అమృత నాయుడు, లూరు కాంగ్రెస్ నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

### "మీర్ పేట్, బాలాపూర్,జిల్లెలగూడ,గాయత్రి నగర్‌లో మహనీయునికీ ఘన నివాళులు"



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06):డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకల పురస్కరించుకొని పలు ప్రాంతాల్లో మహనీయునికి ఘన నివాళులర్పించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మీర్ పేట్ చౌరస్తా, బాలాపూర్ %శ% రోడ్, జిల్లెలగూడ %శ% రోడ్, గాయత్రి నగర్ %శ% రోడ్డుల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు అర్పిస్తూ ఘనంగా నివాళులు నివ్వడంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర టీ యూ ఎఫ్ ఐ డి సీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ముందంజలో నిలిచారు. అంబేద్కర్ రాజ్యాంగం %-% భారత ప్రజాస్వామ్యానికి శాశ్వత దీపస్తంభం నరసింహారెడ్డి కొనియాడారు.అంబేద్కర్ జీవిత పోరాటం, భారత రాజ్యాంగ రచనలో ఆయన చూపిన దూరదృష్టి, బడుగు%-%బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన అహర్నిశ సేవలను ఆయనను స్మరించుకున్నారు. సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణకు అంబేద్కర్ చూపిన మార్గం దేశానికి నేటికీ ప్రేరణగా నిలుస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు

మాజీ ఎంపిటిసి వెంకటేష్ గౌడ్, పాండు గౌడ్, మీర్ పేట్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బాలమణి, గజ్జల రామచందర్, విజవర్ధన్ రెడ్డి, దాస్ అన్న, మహిళా అధ్యక్షులు కాట్నే పద్మశ్రీ, కె. రాజేందర్, సోషల్ మీడియా మీర్ పేట్ కన్వీనర్ బావోజు సిద్దేశ్వర చారి, స్వాగత్ శ్రీను, పరుశు రాం, ఆనంద్, కూతడి సుధాకర్, ఓం ప్రకాష్, సైదులు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక న్యాయ సమతా విలువలను ప్రజల్లో విస్తరించే దిశగా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి : మాజీ మేయర్ దొంతగాని శాంతికోటేష్‌గౌడ్

జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జవహర్‌నగర్ మాజీ మేయర్ దొంతగాని శాంతికోటేష్‌గౌడ్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా బాలాజీనగర్‌లోని జీహెచ్‌ఎంసీ జవహర్‌నగర్ కార్యలయం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహనికి నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘణంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు కల్లేపల్లి సదానందర్, బల్లి శ్రీనివాస్, కుతాడి సాయి, రంగుల శంకర్, పల్లపురవి, కమల్, సన్ని, మారగోని వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్, శిల్పి సత్యానారయణ, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

## నాకు అవకాశం కల్పించండి పెద్ద షాపూర్ అభివృద్ధిలో ముందుంటా

### పెద్ద షాపూర్ సర్పంచ్ అభ్యర్థి బోధం జ్యోతి శ్రీశైలం యాదవ్



శంషాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 06) : సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్ద షాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోధన్ జ్యోతి శ్రీశైలం యాదవ్ గ్రామంలో ఎన్నికల ప్రచారం వేగవంతం చేశారు ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడుతూ నాకు ఒకసారి అవకాశం ఇవ్వండి పెద్ద షాపూర్ గ్రామాభివృద్ధిలో ముందుండి పనిచేస్తానని మీ సేవకురాలిగా మీ ఇంటి బిడ్డగా పనిచేస్తానని ఆమె ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. పెద్ద షాపూర్ లో పెద్దపెద్ద నాయకులు ఉన్న గ్రామంలో మండల స్థాయి పెద్ద నాయకులు ఉన్నా... అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగలేదని ఆమె ప్రజలకు వివరిస్తూ నాకు ఈ ఎన్నికల్లో ఒకసారి అవకాశం ఇవ్వండి పెద్ద షాపూర్ గ్రామాన్ని మండల స్థాయిలో మెరుగైన అభివృద్ధిని చేసి చూపిస్తాను ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలు బలపరచిన నన్ను పెద్ద షాపూర్ గ్రామ ప్రజలు ఈనెల 11న జరగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో నన్ను గెలిపించబోతున్నారని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

### -మహేశ్వరం ఇంచార్జి కిచ్చేన్న గారి లక్ష్మారెడ్డి - కాంగ్రెస్‌లో చేరిన బిజెపి,బీఆర్ఎస్ నాయకులు



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06): గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు అభ్యర్థులను గెలిపించుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. శనివారం కందుకూరు మండలం అగర్ మియా గూడ నుండి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఈర్లపల్లి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి, బీఆర్ఎస్ నాయకులు, పార్టీలో కార్యకర్తలు కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు నీరటి రమేష్ ముదిరాజ్, నరసింహ, లక్ష్మమ్మ పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ ప్రత్యేక జోన్ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలి

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పారిజాత నర్సింహారెడ్డి"



బాలాపూర్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 06):బడంగ్‌పేట్ ప్రాంత అభివృద్ధి, స్థానిక ప్రజల సౌలభ్యం దృష్ట్యా బడంగ్‌పేట్‌ను ప్రత్యేక జోన్‌గా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పలువురు నాయకులతో కలిసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ప్రత్యేక జోన్ అవసరాన్ని వివరించిన పారిజాత నర్సింహారెడ్డి.. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ నిర్వాహక నిర్మాణంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రత్యేక జోన్ ఏర్పాటు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని, నగర ప్రణాళిక, మౌలిక సదుపాయాల అమలు మరింత సమర్థ వంతమవుతుందని వివరించారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈ ప్రతిపాదనను పరిశీలించి తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఐసిసి విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు దిండు శ్రీనివాస్ గౌడ్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. బడంగ్‌పేట్ ప్రత్యేక జోన్ కోసం స్థానిక ప్రజలు, పౌరసంఘాలు కూడా సంఘీభావం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయనీ అన్నారు.

# ఈశ్వరాచారి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కావాలన్న సంకల్పంతో ఆత్మ బలిదానంతో రిజర్వేషన్లు వస్తాయన్న ఆశయంతో ఆత్మ బలిదానం చేసుకున్న అనుముల సాయి ఈశ్వరాచారి కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలని, వారి సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం డిమాండ్ చేశారు. శనివారం సాయి ఈశ్వరచారి అంత్యక్రియల్లో బిసి నాయులతో కలిసి జగన్నాదం పాల్గొన్నారు. బిసిల కు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న కోరికతో ఆత్మ బలిదానం చేసుకున్న ఈశ్వరాచారి ఆశయ సాధన కోసం బిసిలంతా ఏకతాటిపై ఉద్యమించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకు సంబందం లేకుండా పార్టీ ఏదైనా బిసిలను గెలిపించుకోవాలని జగన్నాదం కోరారు. అంత్యక్రియల కార్యక్రమంలో బిసి నాయకులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, కుందారం గణేష్‌చారి, విశ్వకర్మ మహాసభ గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల, ముఖ్య సలహదారులు కనపర్తి లక్ష్మణాచారి, సంయుక్త కార్యదర్శి సునకపు సత్యనారాయణ, వడ్ల అరుణ, కౌలె లోకనాధం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

▶▶ శాస్త్ర సాంకేతిక మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి ▶▶ శాస్త్రవేత్త రఘునందన్‌కుమార్ ▶▶ ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 6)ః శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులను విద్యార్థులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ప్లానిటరీ సోసైటి ఆఫ్ ఇండియా శాస్త్రవేత్త రఘునందన్‌కుమార్ అన్నారు. తెలంగాణ మోడల్‌స్కూల్ ఆధ్వర్యంలో చేవెళ్లలో మోడల్‌స్కూల్‌లో శనివారం రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన, ఇగ్నైట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్లానిటరీ సోసైటి ఆఫ్ ఇండియా శాస్త్రవేత్త రఘునందన్‌కుమార్, మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్, డీఈవో సుశీందర్‌రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా శాస్త్రవేత్త రఘునందన్‌కుమార్ మాట్లాడుతూ.... విద్యార్థులు కొత్తగా ఆలోచించాలని, నూతన ఆవిష్కరణలకు నాంధి పలకాలని సూచించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. వాతావరణ మార్పుల వల్ల తుఫాన్(సైక్లోన్స్) వస్తున్నాయని తెలిపారు. 2010లో గుజరాత్‌లో వచ్చిన తుఫాన్‌తో 10వేల మంది మరణించారని, ఇటీవల మొంథా తుఫాన్ వల్ల 3వేల మంది చనిపోయారన్నారు. శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి సాధించడంతో ముందస్తుగా సైక్లోన్స్‌ను అంచనా వేయగలుగుతున్నామన్నారు. చంద్రయాన్-3 విజయవంతంగా ప్రయోగించి చంద్రునిపై కాలుమోపి సక్సెస్ అయ్యాయమని, త్వరలో చంద్రయాన్ -4 చేపట్టబోతున్నామన్నారు. శాటిలైట్లు హైదరాబాద్‌లో తయారు చేస్తున్నామని, స్పేస్ టెక్నాలజీ విప్లవాత్మక మార్పులకు నాంధి పలకనుందన్నారు. డిసెంబర్ 19న అట్లాస్ గ్రహ శకలం దగ్గరకు రానుందన్నారు. 4వేల నక్షత్రాలు, 6వేల గ్రహాలు కనుగొనడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా 300మంది విప్రో సెలెక్ట్ చేసిందని, 15సంస్థల్లో నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. 30 సబ్జెక్టుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంతోమంది కష్టపడి తయారు చేసిన టెక్నాలజీని మనమందరం ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈవోలు పురన్‌దాస్, అక్బర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

చేవెళ్ల ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రంలోని 33జిల్లాల నుంచి 194మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని 388 కొత్త అవిష్కరణలు, శాస్త్రీయ నామూనాలు, ప్రాజెక్టులు ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ముఖ్యఅతిథులు తిలకించి అభినందించారు. విద్యార్థులు సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడుతాయని డీఈవో సుశీందర్‌రావు తెలిపారు.



# 'అల్లా'దయతో కోలుకుంటున్న 'నయూమ్ ఖాన్'

## బాధితుడిని పరామర్శించిన మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఈస్ట్ ఆనంద్ బాగ్ 139 డివిజన్ ఉప్పరి గూడకు చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎంజీకె నయీమ్ ఖాన్ ఇటీ వల గుండెపోటుకు గురైన విషయం అందరికీ తెలిసిందే. ఆ సమయంలోనే బాధితుడిని మల్కా జిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తన స్వంతంగా రూ 2 లక్షల నగదు అందజేశారు. అంతే కాకుం డా నయూమ్ ఖాన్ వైద్య ఖర్చులు అన్ని తానే భరిస్తానని హమీనిచ్చిన విషయం తెలి సిందే. ఆనాటి నుంచి సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నయూ మ్ ఖాన్ ను శనివారం మరో మారు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరామ ర్శించారు. అన్నింటికి తాను అండగా ఉంటా నని బాధితుడికి, కుటుంబ సభ్యులకు మనో ధైర్యం నింపారు. అక్కడి వైద్యులను కలిసి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కుని, మెరుగైన వైద్యం అందజేయాలని కోరా రు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంత రావు మాట్లాడుతూ బాధితుడు నయూమ్ ఖాన్ కు స్టంట్ వేశారని, అల్లా దయతో కోలు కుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆయన బాగానే ఉన్నారని, మెరుగైన వైద్య చికిత్స అందుతుందన్నారు.

# గుడితాండ అభివృద్ధికి శక్తివంచన లేకుండ పనిచేస్తా

★ఎమ్మెల్యే కసిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ జడ్‌పిటిసి అండదండలతో తాండ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా : గుడితాండ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి కాట్రావత్ సురేష్‌నాయక్





మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 06): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ ఛైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డిల అండదండలతో గుడితాండ గ్రామపంచాయతి సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతానని గుడితాండ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి కాట్రావత్ సురేష్‌నాయక్ తెలిపారు. గత ఎన్నికల్లో తన సతీమణి కాట్రావత్ స్వప్నను గ్రామపంచాయతి ప్రజలు, నాయకులు, యువత మొత్తం ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నుకున్నప్పటికి అప్పట్లో రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం, కల్వకుర్తిలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అధికారంలో ఉండడం మూలంగా ఆశించినమేర అభివృద్ధి చేయలేకపోయినట్లు, ప్రస్తుతం తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రజాపాలన కొనసాగుతున్నందున అర్హు లందరికి ప్రభుత్వం ద్వారా కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరేచేయించి సమస్యలు లేని గ్రామ పంచాయతిగా గుడితాండను తీర్చి దిద్దుతామని సురేష్‌నాయక్ తెలిపారు. ఈ నెల 5న గుడితాండ కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తనకు గ్రామపంచాయతి మెజార్టీ ప్రజలు, నాయకులు, యువకులు అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. గ్రామపంచాయతి సమగ్రాభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలిపించాలని సురేష్‌నాయక్ కోరారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

## -కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయా ల్సిన అవసరం ఉందని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని గౌతంనగర్ డివిజ న్ పరిధిలోని ఇందిరా నెహ్రూనగర్, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, మల్లికార్జున్ న గర్, న్యూ వెంకటేశ్వర నగర్, మిర్జాలగూడల లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో బీఆర్‌ఎస్ నాయకులు మేకల రాముయా దవ్, బైరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపపేట్ డివిజన్ పరిధిలో చంపాపేట్ చౌరస్తా, కట్టుకోని కుంట వద్ద రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశానికి అంబేద్కర్ చేసిన దిశా నిర్దేశం, భవిష్యత్ భారతాన్ని పదిలం చేసేలా వారు చూపిన మార్గం సదా ఆచరణీయం. అంబేద్కర్ ఆదర్శా లను ముందుకు తీసుకెళుతూ, వివక్షలు లేని వికసిత్ భారత్ వైపు అడుగులు వేసేలా ప్రతి ఒక్కరూ కృషి చెయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి జగన్, బైగల్లా రాము, కట్ట వెంకటేష్, పోరెడ్డి రవీందర్ రెడ్డి,లింగాల దశరథ్ గౌడ్, పాశం శ్రీశైలం, యోగి రాజ్, శ్రీధర్ గౌడ్, శ్రవణ్ కుమార్, అంజి, సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచశాంతికి బుద్ధిజమే శరణ్యం : పద్మశ్రీ కొలకలూరి ఇనాక్

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 6 : ప్రపంచ శాంతికి బుద్ధిజమే శరణ్యమని యస్.వి.యూనివ ర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ పేర్కొన్నారు. రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో గౌతమబుద్ధ ఫౌండేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రముఖ కవి డా.బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో డా.కోగంటి ఉషారాణి రాసిన "ఉషోదయ సాహితీ కిరణాలు" కోగంటి శాంతిశ్రీ రాసిన "నిశ్శబ్ద శాంతి గీతం' పుస్తకాలను కొలకలూరి ఇనాక్,బి.యస్.రాములు ఆవిష్కరించారు.బుద్ధుని సందేశాలను ముందు తరాలకు అందించడానికే గౌతమ బుద్ధ ఫౌండేషన్ స్థాపించామని వ్యవస్థాపక అధ్యక్షులు డా.ఉషారాణి తెలిపారు. బుద్ధుని సందేశాలు ప్రపంచ దేశాల ప్రజలను ఎంతగానో ప్రభావితం చేశాయని బుద్ధం శరణం గచ్ఛామి,ధర్మం చరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి అన్న మూడు సూత్రాలు ప్రపంచమానవాళిని శాంతిమార్గంలో నడిపి స్తాయని బి.ఎస్.రాములు ఉద్ఘాటిం చారు.కోగంటి ఉషారాణి, కోగంటి శాంతిశ్రీల కవితా సంకలనాల్లో అనేక సామాజిక అంశాలకు సంబంధించిన కవితలున్నాయని డా.రాధా కుసుమ తెలిపారు. కార్యక్రమంలో డా.పి. విజయలక్ష్మి పండిట్, డా.వి.డి.రాజగోపాల్, డా.జెల్ది విద్యాధర్, యలవర్తి ధనలక్ష్మి, చీకోలు సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన సంగీతపు రాజలింగం,ఆరికపూడి రఘు,అంజనీ కుమారి,గొట్టిపర్తి యశోద,డా.రాధా కుసుమ,బరిగెల శివ,జర్నలిస్ట్ బుచ్చయ్య తదితర పదిహేను మందిని గౌతమ్ బుద్ధ జ్ఞానరత్న పురస్కారాలతో ఘనంగా సన్మానించారు.డా.అరవ రవీంద్రబాబు నిర్వహణలో జరిగిన కవి గాయక సమ్మేళనం సభికులను అలరించింది.